teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక


ములుగు | సంపుటి : 03 | సంచిక : 218 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 7 డిసెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## డిసెంబర్ 11న ప్రారంభం కానుంది 7వ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్




.. వివరాలు 2లో



02

## హోంగార్డుల జీతాలను పెంచుతున్నట్లు సీఎం ప్రకటన

జనవరి నుంచి అమల్లోకి రానున్న సదుపాయాలు



02

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం గుడ్‌న్యూస్

కొత్త విద్యాలయాల ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం



# గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు కుదరదు

తేల్చి చెప్పేసిన సుప్రీంకోర్టు

వాయిదా కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన కోర్టు



తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణ గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు చేయడం కుదరదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్ వాయిదా కోరుతూ దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. - తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్)

# రాష్ట్రాలను వీడని వర్షాలు

తాజాగా వాతావరణ శాఖ మరోసారి రెయిన్ అలర్ట్ జారీ

రానున్న మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం



తెలుగు రాష్ట్రాలను వర్షాలు వీడడం లేదు. ఈ క్రమంలో తాజాగా వాతావరణ శాఖ మరోసారి తెలంగాణ ప్రజలకు రెయిన్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో రానున్న మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది.

హైదరాబాద్, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించింది. వచ్చే వారం రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండబోదని వెల్లడించింది. రాష్ట్రంలోకి కింది స్థాయి గాలులు ప్రధానంగా తూర్పు, ఆగ్నేయం దిశల నుంచి వీస్తున్నట్లు పేర్కొంది. ఈక్రమంలో

మిగతా 2 లో

# ఇకపై రూ.2 లక్షల రుణాలు తీసుకునే వెసులుబాటు

రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా

చిన్న, సన్నకారు రైతులకు పెద్ద ఉపశమనం




.. వివరాలు 2లో



# పదో తరగతిలో సెమిస్టర్ విధానం యోచనలో ప్రభుత్వం

ఏడాదికి రెండుసార్లు పరీక్షలు నిర్వహణపై పరిశీలన

పిల్లలపై ఒత్తిడిని తగ్గించేందుకు ఆరు నెలలకోసారి పరీక్షలు..?

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతిలో సెమిస్టర్ విధానాన్ని తీసుకువచ్చేందుకు యోచిస్తున్నది. ఏడాదికి రెండుసార్లు పరీక్షలు నిర్వహిస్తే ఎలా ఉంటుందనే అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నది. ప్రస్తుతం పదో తరగతి పరీక్షలను మార్చి, ఏప్రిల్ నెలల్లో ఒకేసారి నిర్వహిస్తున్నారు. దీంతో ఒకేసారి సిలబస్ మొత్తం చదివి

మిగతా 2 లో

# అంబేద్కర్‌ని స్మరించుకునే అవకాశం ఇవ్వట్లేదు

సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డి ఆ రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ని స్మరించుకునే అవకాశం ఇవ్వట్లేదని అని బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ మండిపడ్డారు. 125 అడుగుల అతి పెద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించేందుకు అవకాశం

మిగతా 2 లో



## తెలంగాణ తల్లికి కొత్త రూపం కొత్త విగ్రహం

ఆడబిడ్డను గుర్తు చేస్తోన్న తెలంగాణ తల్లి విగ్రహం

ఆకట్టుకుంటున్న సామాన్య మహిళ రూపం

డిసెంబర్ 9న ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి

.. వివరాలు 2లో

## భారతీయ సంకేత భాష కోసం పీఎం ఈ-విద్యా ఛానెల్ ప్రారంభం




న్యూ ఢిల్లీ, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శుక్రవారం న్యూఢిల్లీలో భారత సంకేత భాష కోసం %ూవీ వ-ఎఱసఎఖ ఱుఎ 24ఐ%7 ఛానెల్‌ని ప్రారంభించారు. మంత్రిత్వ శాఖ ప్రకారం, ఛానెల్ భారతీయ సంకేత భాష యొక్క ప్రమోషన్‌కు అంకితం చేయబడింది మరియు ఐఎస్ఎల్ ని ఒక భాషగా మరియు సబ్జెక్ట్‌గా ప్రచారం చేయడానికి

మిగతా 2 లో

# అందుబాటులోకి రానున్న రాష్ట్ర విపత్తు స్పందన దళం రంగం



ప్రజా పాలన విజయోత్సవాల్లో దళాన్ని ప్రారంభించిన సీఎం

హైదరాబాద్, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో జాతీయ విపత్తు స్పందన దళం తరహాలో రాష్ట్ర విపత్తు స్పందన దళం రంగం అందుబాటులోకి రానుంది. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర విపత్తు నిర్వహణ దళాన్ని సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. భారీ అగ్ని ప్రమాదాలు, వరదలు, భూకంపం వంటి విపత్తులు సంభవించినప్పుడు అత్యవసర సహాయ

మిగతా 2 లో

## ఈనెల 8వ ఎమ్మెల్యేలతో కెసిఆర్ కీలక సమావేశం

వెల్లడించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్



.. వివరాలు 2లో



## పుష్పా 2 సినిమా తొక్కిసలాటలో ఓ మహిళ మృతి

ఘటనపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్పా 2 సినిమా చూసేందుకు వచ్చి అక్కడ జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతిచెందిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై

మిగతా 2 లో

# గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు చేయడం కుదరదు



తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణ గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు చేయడం కుదరదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు, మెయిన్స్ వాయిదా కోరుతూ దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. 2022లో ఇచ్చిన గ్రూప్-1 నోటిఫికేషన్ ను పక్కన పెట్టి 2024లో కొత్త నోటిఫికేషన్ విడుదల చేయడం చట్ట విరుద్ధమంటూ గతంలో తెలంగాణ హైకోర్టులో కొంతమంది అభ్యర్థులు పిటిషన్ దాఖలు చేశారు. 2024 గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షల్లో కూడా 14 తప్పులున్నాయని, మెయిన్స్ ను వాయిదా వేయాలని కూడా అభ్యర్థులు కోరారు. హైకోర్టులో ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థులకు చుక్కెదురవడంతో పిటిషన్ కొట్టివేశారు. హైకోర్టు తీర్పును సుప్రీంలో ప్రిల్సిమ్స్ రాసిన అభ్యర్థులు సవాలు చేశారు. జస్టిస్ పి ఎస్ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. కోర్టును ఆశ్రయించిన అభ్యర్థులు ఎవరూ ప్రిలిమ్స్ పరీక్షలు పాస్ కానందున మెయిన్స్ వాయిదా వేయాల్సిన అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో కోర్టుల జోక్యం అనవసరమని, దీనివల్ల రిక్రూట్ మెంట్ ప్రక్రియ తీవ్ర జాప్యమవుతుందని కూడా ధర్మాసనం అభిప్రాయపడింది. అభ్యర్థుల అభ్యంతరాలను పక్కన పెట్టి మెయిన్స్ పరీక్షల నిర్వహణకు సుప్రీం ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## పుష్పా 2 సినిమా తొక్కిసలాటలో ఓ మహిళ మృతి



మొదటి పేజీ తరువాయి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ సంధ్య థియేటర్ దగ్గర జరిగిన సంఘటన బాధ కలిగించిందన్నారు. రేవతి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇక నుంచి బెనిఫిట్ షోలకు పర్మిషన్ ఇవ్వమంటూ సంచలన ప్రకటన చేశారు. హీరోలు అలాంటి టైంలో వెళ్ళడం కరెక్టేనా అని ప్రశ్నించారు. ఈ ఘటనపై చట్ట పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంధ్యా థియేటర్ వద్ద జరిగిన ఘటనపై హీరో కానీ చిత్ర యూనిట్ స్పందించకపోవడం బాధాకరమన్నారు. మనిషి ప్రాణం తీస్కొస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలకోట్ల కలక్షన్స్ అని చెప్తున్నారు కదా బాధితులకు 25 లక్షలు ఇవ్వాలని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆ సినిమా హీరోకి, ప్రొడ్యూసర్స్‌కు చెప్తున్న వాళ్ళని ఆదుకోండి అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

## ఈనెల 8వ ఎమ్మెల్యేలతో కెసిఆర్ కీలక సమావేశం

హైదరాబాద్, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర రాజకీయాల్లో గులాబీ బాస్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ యాక్టీవ్ కాబోతున్నట్లు తెలుస్తోంది. ఈనెల 8వ తేదీన బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలతో కీలక సమావేశం నిర్వహించబోతున్నారు. ఎర్రవెల్లిలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో సమావేశానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు. ఈ విషయాన్ని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలియజేశారు. తాజా రాజకీయాలు, హరీష్ రావు, కౌశిక్ రెడ్డి అరెస్టుకు సంబంధించిన విషయాలు, పట్నం నరేందర్ రెడ్డి వ్యవహారం గురించి కీలకంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. అనంతరం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అంశాలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేయనున్నారు.

## భారతీయ సంకేత భాష కోసం పీఎం ఈ-విద్యా ఛానెల్‌ని ప్రారంభం

ఉద్దేశించబడింది. పాఠశాల పిల్లలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు మరియు ఇతర వాటాదారుల కోసం ఛానెల్ లెర్నింగ్ కంటెంట్‌ను వ్యాప్తి చేస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సందర్భంగా శ్రీ ప్రధాన్ మాట్లాడుతూ, ఈ ఛానెల్ కమ్యూనికేషన్‌ను సులభతరం చేయడానికి ఒక వారధి అని మరియు సమాజాన్ని మరింత సమగ్రంగా మరియు ప్రగతిశీలంగా మారుస్తుందని అన్నారు. భారతీయ సంకేత భాష ప్రపంచ ప్రమాణాలను నిర్దేశించే సామర్థ్యాన్ని కలిగి ఉందని, పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలను సృష్టించగలదని మరియు భారతదేశాన్ని మరింత సమగ్ర భవిష్యత్తు వైపు నడిపించగలదని ఆయన నొక్కి చెప్పారు




## తెలంగాణ తల్లికి "కొత్త రూపం" కొత్త విగ్రహం



తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ తల్లికి కొత్త రూపం కొత్త విగ్రహం వచ్చేసింది. తెలంగాణ ఆడబిడ్డను గుర్తు చేస్తోంది తెలంగాణ తల్లి విగ్రహం. తెలంగాణ సామాన్య మహిళ రూపం ఆకట్టుకుంటుంది. ఆకు పచ్చ చీరలో దర్శనం ఇస్తుంది తెలంగాణ తల్లి. చేతికి మట్టి గాజులతో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిండుదనం తీసుకొచ్చింది తెలంగాణ తల్లి విగ్రహం. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైన సంగతి తెలిసిందే. డిసెంబర్ 9న సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. బంగారు రంగు అంచుతో ఉన్న ఆకుపచ్చని చీర, ఎడమ చేతిలో వరి కంకి, మొక్క జొన్న కంకి, సజ్జ కంకి, చేతికి, మెడలో తీగ, ఆకుపచ్చ గాజులు, పోరాట స్ఫూర్తిని తెలిపేలా పిడికిళ్లతో తెలంగాణ తల్లి కొత్త విగ్రహం చూడ ముచ్చటగా ఉంది.

తెలంగాణ తల్లి కొత్త విగ్రహం ప్రత్యేకతలివే:

ఆకుపచ్చని చీర
ఎడమ చేతిలో వరి కంకి, మొక్క జొన్న కంకి, సజ్జ కంకి
మెడలో తెలంగాణ పల్లె ఆడపడుచులు ధరించే తీగ
చేతికి ఆకుపచ్చ గాజులు
బంగారు రంగు అంచు ఆకుపచ్చ చీర
పోరాట స్ఫూర్తిని తెలిపేలా బిగించి న పిడికిళ్లు
అభయహస్తంతో తెలంగాణకు ఆశీస్సులు
నుదుటన ఎర్రటి కుంకుమ బొట్టు
చెవికి కమ్మలతో తెలంగాణ తల్లి విగ్రహం

## అందుబాటులోకి రానున్న రాష్ట్ర విపత్తు స్పందన దళం రంగం




మొదటి పేజీ తరువాయి

చర్యలు చేపట్టడానికి ఈ దళం అన్ని వేళలా సిద్ధంగా ఉంటుంది. తెలంగాణ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు 2000 మంది సిబ్బందితో ఇది ఏర్పాటు కానుంది. అగ్నిమాపకశాఖలోని ఫైర్‌స్టేషన్లు ఇక నుంచి ఎస్డీఆర్ఎఫ్ స్టేషన్లుగా మార్పు చెందనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 137 ఫైర్‌స్టేషన్లలోని దాదాపు వెయ్యి మంది సిబ్బందితో పాటు తెలంగాణ ప్రత్యేక పోలీసు విభాగానికి చెందిన పది కంపెనీలతో కూడిన 1000 మంది సిబ్బంది ఈ దళంలో విధులు నిర్వర్తించనున్నారు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది కోసం కొత్తగా 20 బస్సులు, ట్రక్కులు, బొలేరోలతో పాటు 40 వాటర్‌బోట్లు కొనుగోలు చేశారు. కాగా వీటన్నిటిని కాసేపటి క్రితం సీఎం ఆవిష్కరించారు. అగ్నిప్రమాదాల్లో సహాయ చర్యల కోసం సిబ్బందికి శిరస్త్రాణాలు, చేతి గ్లౌజ్‌లు, కంటి అద్దాలు, రెఫ్లెక్టివ్ టేప్‌లు, సేఫ్టీషూ, మెడికల్ ఫస్ట్ రెస్పాండర్ కిట్లను కూడా సమకూర్చారు.

## డిసెంబర్ 11న ప్రారంభం కానుంది 7వ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్




న్యూ ఢిల్లీ, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 7వ ఎడిషన్ డిసెంబర్ 11న దేశవ్యాప్తంగా 51 కేంద్రాలలో ప్రారంభమవుతుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ కార్యక్రమాన్ని వాస్తవంగా ప్రారంభించనున్నారు. ఈ దేశవ్యాప్త చొరవ విద్యార్థులకు వారి దైనందిన జీవితంలో ఎదు-రయ్యే కొన్ని ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడానికి వేదికను అందిస్తుంది, తద్వారా ఉత్పత్తి ఆవిష్కరణ సంస్కృతిని మరియు సమస్య-పరిష్కార మనస్తత్వాన్ని ప్రోత్సహిస్తుంది. గత ఎడిషన్‌ల మాదిరిగానే, విద్యార్థి బృందాలు మంత్రిత్వ శాఖలు, విభాగాలు మరియు పరిశ్రమలు అందించిన సమస్య ప్రకటనలపై పని చేస్తాయి లేదా 17 థీమ్‌లలో దేనినైనా స్టూడెంట్ ఇన్నోవేషన్ కేటగిరీలో వారి ఆలోచనలను సమర్పించవచ్చు. గుర్తించబడిన మరియు పరిష్కరించబడిన సవాళ్లు జాతీయ ప్రాముఖ్యత మరియు జాతీయ ప్రాధాన్యతల రంగాలకు అనుసంధానించబడిన 17 ప్రధాన థీమ్‌లను కవర్ చేస్తాయి. వీటిలో హెల్త్‌కేర్, సప్లై చైన్ మరియు లాజిస్టిక్స్, స్మార్ట్ టెక్నాలజీస్, హెరిటేజ్ అండ్ కల్చర్, సస్టైనబిలిటీ, ఎడ్యుకేషన్ మరియు స్కిల్ డెవలప్‌మెంట్ మొదలైనవి ఉన్నాయి. ఈ సంవత్సరం, 54 మంత్రిత్వ శాఖలు, శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్యూ లు మరియు పరిశ్రమల ద్వారా 250 కంటే ఎక్కువ సమస్య ప్రకటనలు సమర్పించబడ్డాయి, ఇన్స్టిట్యూట్ స్థాయిలో అంతర్గత హ్యాకథాన్‌లు 240 శాతం పెరిగాయి.

## రాష్ట్రాలను వీడని వర్షాలు

మొదటి పేజీ తరువాయి

ఆదిలాబాద్, వికారాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కొమురంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, నాగర్‌కర్నూల్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇక పంట కోతకు వచ్చిన సమయంలో వాతావరణ శాఖ వర్షాలపై ప్రకటన చేయడం రైతులలో ఆందోళన కలిగిస్తోంది.

హోంగార్డుల జీతాలను పెంచుతున్నట్లు సీఎం ప్రకటన

## హోంగార్డుల జీతాలను పెంచుతున్నట్లు సీఎం ప్రకటన



తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హోంగార్డుల జీతాలను పెంచుతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఎస్‌డీఆర్ఎఫ్ (స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్) లోగోని, సంబంధిత వాహనాలను, బోట్లను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 6 హోంగార్డ్స్ రైజింగ్ డే. ఈ సందర్భంగా వారికి ఒక శుభ వార్త చెబుతున్నాం. హోమ్ గార్డుల రోజు వేతనాన్ని రూ.921 నుంచి రూ.1000కి, వీక్లీ పరేడ్ అలవెన్స్‌ను నెలకు రూ.100 నుంచి రూ.200కు పెంచుతున్నాం. హోమ్ గార్డ్స్ దురదృష్టవశాత్తు సహజమరణం పొందినా, ప్రమాదంలో మరణించినా రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇస్తూ నిర్ణయం తీసుకుంటున్నాం అని అన్నారు. కాగా, హోంగార్డులకు పెంచిన జీతాలు, ఇతర సదుపాయాలు జనవరి నుంచి అమల్లోకి రానున్నాయి.

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం గుడ్‌న్యూస్

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాలకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. తెలుగు రాష్ట్రాల్లో కొత్త విద్యాలయాల ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. తెలంగాణలో కొత్తగా 7 నవోదయ విద్యాలయాలు. దేశవ్యాప్తంగా 85 కేంద్రీయ విద్యాలయాలు, 28 నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. అలాగే హర్యాణాకు ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు వీలుగా రిథాల-కుండ్లీ మధ్య 26.46 కి.మీ మేర ఢిల్లీ మెట్రో విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు.

## ఇకపై రూ.2 లక్షల రుణాలు తీసుకునే వెసులుబాటు




న్యూ ఢిల్లీ, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): రైతులకు ఆర్బీఐ శుభవార్త చెప్పింది. ఇకపై రూ.2 లక్షల వరకు రుణాలు తీసుకునే వెసులుబాటు కల్పించింది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా. చిన్న, సన్నకారు రైతులకు పెద్ద ఉపశమనం ఇచ్చేలా భారతీయ రిజర్వ్ బ్యాంక్ శుక్రవారం కీలక ప్రకటన చేసింది. చిన్న, సన్నకారు రైతులకు ఎలాంటి పూచీకత్తు లేకుండానే ఇచ్చేలా రుణాల పరిమితిని ₹ 1.66 లక్షల నుంచి ₹ 2 లక్షలకు పెంచింది భారతీయ రిజర్వ్ బ్యాంక్. ప్రస్తుత సమయంలో ఖర్చులు, ద్రవయోల్బణం, పెట్టుబడి ఇలా అనేక రకాల అంశాలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో చిన్న అలాగే సన్న కారు రైతులకు ఊరట కలిగించేందుకు రెండు లక్షల వరకు రుణాలు పెంచుతున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటన చేసింది. 2019 సంవత్సరంలో అచ్చం ఇలాగే రుణ పరిమితిని పెంచింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. అప్పుడు లక్ష రూపాయల నుంచి 1.6 లక్షల వరకు పెంచింది.

## పదో తరగతిలో సెమిస్టర్ విధానం యోచనలో ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

పరీక్షలు రాయాల్సి రావడంతో విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో పిల్లలపై ఒత్తిడిని తగ్గించేందుకు ఆరు నెలలకోసారి పరీక్షలు పెడితే ఎలా ఉంటుందన్న దానిపై అధ్యయనం చేస్తున్నది. సెమిస్టర్ విధానంపై ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నది. విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఈ నెల 2న ఖమ్మం జిల్లా కుసుమంచి, జీళ్ల చెరువు హైస్కూళ్లను సందర్శించిన సందర్భంలో ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.

## అంబేద్కర్‌ని స్మరించుకునే అవకాశం ఇవ్వట్లేదు

మొదటి పేజీ తరువాయి

ఇవ్వకపోవడంపై స్పందిస్తూ పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సంబంధించిన ఫోటోలను పోస్ట్ చేశారు. దీనిపై ఆయన రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని తిరుగుతాడని, ఆ రాజ్యాంగం రచించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని కేసీఆర్ గౌరవంగా తెలంగాణ నడిబొడ్డున హుస్సేన్ సాగర్ తీరాన సగౌరవంగా ప్రతిష్టించారని గుర్తు చేశారు. అదే రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన సీఎం రేవంత్ కనీసం మహనీయుడు అంబేద్కర్ జయంతి, వర్ధంతులకు కనీసం దండేసి, దండంపెట్టి స్మరించుకునే అవకాశం ఇవ్వడం లేదని విమర్శలు చేశారు. కేసీఆర్ కట్టిన సచివాలయంలో, పోలీస్ కంట్రోల్ రూమ్ లో సమీక్షలు చేస్తూ, కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లను, యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రారంభిస్తూ, కేసీఆర్ ప్రతిష్టించిన అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించకుండా నిర్బంధిస్తారా? అని ప్రశ్నించారు. అంతేగాక ఇది దళితుల మీద కక్ష్యా? లేక మహనీయులు అంబేద్కర్ గారి మీద వివక్షా? అని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# రెండు దేశాల మధ్య మరింత దూరం

బంగ్లాదేశ్, భారత్ మధ్య గ్యాప్ రోజు రోజుకూ ముదురుతోంది. బంగ్లాలో భారతీయులను, ముఖ్యంగా హిందూ మైనారిటీలకు వ్యతిరేకంగా ఘోరమైన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఎప్పుడు ఏ హిందువుపై దాడి జరుగుతుందో.. ఏ హిందూ నాయకుడు అరెస్ట్ అవుతారో అనే ఆందోళన పెరుగుతోంది. దీనితో, అటు బంగ్లాదేశ్‌లోనే కాక భారత్‌లోనూ నిరసనలు పెరుగుతున్నాయి. త్రిపురలో బంగ్లాదేశీయులకు భోజనం, వైద్య సేవలు బంద్ అంటూ భారీ ర్యాలీలు జరుగుతున్నాయ్. మరోవైపు, బంగ్లా-భారత్‌తో సంబంధాల్లో మార్పు వచ్చిందనీ.. తిరిగి బలోపేతం చేస్తామంటూ రెండు దేశాలూ వ్యాఖ్యానిస్తున్నాయి.బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడుల నేపధ్యంలో రెండు దేశాల్లోనూ ఆందోళనలు పెరుగుతున్నాయ్. ఇటీవల, బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ టెంపుల్‌కు చెందిన గురువును పోలీసులు అరెస్ట్ చేయడంతో పరిస్థితుల మరింత దారుణంగా మారాయి. తర్వాత మరో హిందూ గురువును కూడా అరెస్ట్ చేసారు. దీనితో, బంగ్లాదేశ్‌లో, అసలు, తిలకం, కాషాయం వాడొద్దంటూ ఇస్కాన్ టెంపుల్, అక్కడి హిందువులకు సూచించే పరిస్థితి వచ్చింది.ఇటీవల, భారత ఏజెంట్ అంటూ ఒక జర్నలిస్ట్‌పై కూడా దాడి జరిగింది. బంగ్లాదేశ్‌కు వెళ్లే భారతీయ పర్యాటకులపై దాడులు జరుగుతున్నాయి. ఇటు, భారత్‌లో కూడా ఇలాంటి హైట్రేట్ కొనసాగుతోంది. త్రిపురలో బంగ్లాదేశానికి వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. త్రిపురలో బంగ్లాదేశీయులకు భోజనం, వైద్య సేవలు నిరాకరించాలని నిరసనకారులు పిలునిచ్చారు. అగర్తలలోని బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాన్ని చుట్టుముట్టారు. ఇక, త్రిపురలో జరుగుతున్న బంగ్లా వ్యతిరేక కార్యక్రమాలు వెస్ట్ బెంగాల్‌లో కూడా మొదలైతే..? పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారుతుందనడంలో సందేహం లేదు.బంగ్లాదేశ్‌లో మహ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం దేశంలో హిందువులు, భారతీయుల భద్రత గురించి అన్ని రక్షణ చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నప్పటికీ, వారిపై దాడులు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గత నెలలో, రాజధాని ఢాకాలో భారత పర్యాటకుడు సయన్ ఘోష్‌ను స్థానిక ప్రజలు దారుణంగా కొట్టారు. దాడి అనంతరం తాను ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు శ్యాంపూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుంటే.. పోలీసులు చర్య తీసుకోకపోగా.. బంగ్లాదేశ్‌కు రావడానికి గల కారణాలేంటంటూ ప్రశ్నించడం ప్రారంభించారని భాదితుడు ఘోష్ ఆరోపించారు.ఆ తర్వాత అగర్తల నుంచి కోల్‌కతా వెళ్తున్న బస్సుపై కూడా దాడి ఘటన వెలుగు చూసింది. బంగ్లాదేశ్‌లోని బ్రాహ్మణ బారియా జిల్లాలో అగర్తల నుంచి కోల్‌కతా వెళ్తున్న బస్సుపై దాడి జరిగింది. ఇలాంటి ఘటనలు చూస్తుంటే, భారతీయులకు బంగ్లాదేశ్ ఏ మాత్రం సురక్షితం కాదనే సందేహాలు వస్తున్నాయి.నవంబర్ 30న ప్రముఖ హిందూ మహిళా జర్నలిస్టుపై బంగ్లాదేశ్‌లో దాడి జరిగింది. బంగ్లాదేశ్‌ను భారత్‌లో భాగం చేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఆరోపిస్తూ బంగ్లాదేశ్ సీనియర్ జర్నలిస్టు మున్నీ సాహాను అల్లరి గుంపు ఢాకాలో చుట్టుముట్టింది. సాహా ఒక భారతీయ ఏజెంట్ అనీ.. మాజీ ప్రధాని షేక్ హసీనాకు మద్దతుదారంటూ ఆమెను చుట్టుముట్టారు. ఆమెపై దుర్భాషలాడుతూ దాడికి చేసేందుకు ప్రయత్నించారు.చుట్టుపక్కల జనాలు మహిళా జర్నలిస్టుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తర్వాత, ఆమెను పోలీసులు తేజ్ గావ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో ఆమెను అరెస్టు చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. అయితే, ఆమెను అరెస్టు చేయలేదని తర్వాతి రోజు బంగ్లాదేశ్ పోలీసులు వివరణ ఇచ్చారు. కాగా సాహాను వేధించిన వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వైరల్‌గా మారిన ఈ దాడి వీడియోలో.. 57 మంది ప్రాణాలు బలిగొన్న బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటుకు సంబధించి ఆమె ప్రజలను తప్పుదారి పట్టించిదంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా, భారతదేశానికి రాజకీయ శరణార్థిగా వచ్చినప్పటి నుండీ ఆ దేశంలో భారత వ్యతిరేకత బహిర్గతమయ్యింది. ఆమెను భారత్, శరణార్థిగా కాకుండా, రాజకీయ శరణార్థిగానే ప్రకటించినా బంగ్లాదేశ్ నేతలు మాత్రం.. ఆమెను తమ దేశానికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ వచ్చారు. అక్కడ కొన్ని వర్గాలను రెచ్చగొట్టి, భారత్‌కి వ్యతిరేకంగా నిరసనలు పురిగొల్పడాన్ని తరచూ ప్రయత్నిస్తూనే ఉన్నారు.ఇస్కాన్ గురువు చిన్మయ్ కృష్ణదాస్‌ను దేశ ద్రోహిగా ప్రకటించడం దగ్గర నుండీ ఈ వివాదాలు మరింత తీవ్రం అయ్యాయి. ఈ క్రమంలోనే? బంగ్లాదేశ్ విద్యార్థులు.. బంగ్లాదేశ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలోకి వెళ్తూ.. ఆ సంస్థ గేటు దగ్గర నేలపై పరచి ఉన్న భారత జాతీయ జెండాను తొక్కుకుంటూ వెళ్తున్న దృశ్యం నవంబర్ 27న ఎక్స్‌లో ట్వీట్ చేయగా? సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.మరోవైపు, భారతదేశానికి చెందిన టీవీ ఛానళ్లపై నిషేధం విధించాలని కోరుతూ అక్కడి హైకోర్టులో పిటిషన్ దాఖలయ్యింది. బంగ్లాదేశ్‌లోని సుప్రీంకోర్టు న్యాయవాది ఈ పిటిషన్ వేసినట్లు తెలుస్తోంది.భారత టీవీ ఛానళ్లు బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయని సదరు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ దుష్ప్రచారం వల్ల రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉందని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల బంగ్లాదేశ్ సార్వభౌమత్వానికి ముప్పు వాటిల్లుతుందని వెల్లడించారు. ఈ పిటిషన్‌పై బంగ్లాదేశ్ హైకోర్టు వచ్చే వారం విచారణ జరపనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల మధ్య భారత్‌లో కూడా బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు రేగాయి. బంగ్లాదేశ్‌లో హిందూ సన్యాసి చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్, అక్కడి హిందువులపై జరుగుతున్న దాడులపై త్రిపురలో నిరసన ర్యాలీ చేపట్టారు.త్రిపుర రాజధాని అగర్తలాలోని బంగ్లాదేశ్ అసిస్టెంట్ హైకమిషన్ వద్ద డిసెంబర్ 1న ఈ నిరసన ప్రదర్శన నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై వరుస దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుమారు 50 మంది నిరసనకారులు బంగ్లాదేశ్ ఎంబసీ ప్రాంగణంలోకి దూసుకెళ్లినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై దాడులతో పాటు.. భారతీయ జెండాను అగౌరవ పరిచినందుకు బంగ్లాదేశ్ నుండి వచ్చే అతిథులకు సేవలు నిలిపి వేయాలని నిర్ణయించుకున్నట్లు ఆల్ త్రిపుర హోటల్ ఒ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ తెలిపింది.

# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**- అక్రమ అరెస్టులతో గొంతు నొక్కే ప్రయత్నం**
**- ప్రభుత్వ అణచివేతలకు, అక్రమ అరెస్ట్ లకు భయపడం**
**- బీఆరెస్ రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్**



పాలకీడు, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండని బిఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేలు నాయకులు ప్రజల పక్షాన పోరాడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్ అన్నారు.బీఆరెస్ నేతల గురువారం అరెస్టులో భాగంగా శుక్రవారం ఎలాంటి అవంచనియ సంఘటనలు జరగకుండా సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం బిఆర్ఎస్ పార్టీ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు దౌర్జన్యంగా ఇంట్లోకి పోయి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అరెస్ట్ను ఖండిస్తూ ఇంటి దగ్గరికి అడగడానికి వెళ్లిన పార్టీ మాజీ మంత్రులు హరీష్ రావు,జగదీశ్వర్ రెడ్డి, నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడానికి నిరసనగా శుక్రవారం పార్టీ పిలుపు మేరకు హైదరాబాద్ కు పాలకీడు మండలంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు బయలుదేరుతుంటే పోలీసులు ఉదయం ఇండ్లకు వచ్చి అరెస్ట్ చేయడం హెయమైన చర్య అని పోలీసులు అరెస్టులు నిర్బంధాలు ఎన్ని చేసినా ఎన్ని అక్రమ కేసులు పెట్టిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాడుతామని కాంగ్రెస్ పార్టీకి తెలియజేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంద నాగయ్య, వీరబాబు,లక్ష్మణ్ వెంకన్న పాల్గొన్నారు.

# ఘనంగా బి.ఆర్అంబేద్కర్ వర్ధంతి



**పొనుగోడు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో**

గరిడేపల్లి, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): పొనుగోడు గ్రామములో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడూతు అంబేద్కర్ చూపిన బాటలో మనమంతా పయనించలన్నారు. వారి ఆశయ సాధనకు కృషి చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్

**జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): జిల్లాలో డిసెంబర్ 7వ మరియు 8వ తేదీ లలో ఎస్సిఆర్టి ఆదేశానుసారంగా జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు ఉంటాయని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ తెలిపారు. రాజేందర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమము నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు కలెక్టర్ ఆదేశానుసారంగా ఏర్పాట్లు చేస్తూ సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇట్టి సైన్స్ ఫెయిర్ లో 300 సైన్స్ ఎగ్జిబిట్స్ 57 ఇన్స్పైర్ ప్రదర్శనలు ప్రదర్శించబ బడుతాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్పర్సన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపాలిటీ చైర్పర్సన్ వెంకటలక్ష్మి, మునిసిపాలిటీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, పదో వార్డ్ కౌన్సిలర్ బద్ది సమ్మయ్య పాల్గొంటారని అన్నారు. వివిధ పాఠశాల నుండి ప్రదర్శన వీక్షించడానికి డిసెంబర్ ఏడో తేదీన కాటారం, మహదేపూర్, మహాముత్తారం, పలిమెల, మల్హార్ మండలాల నుండి విద్యార్థులు వీక్షించడానికి వస్తారని. అలాగే 8వ తేదీ న భూపాలపల్లి, రేగొండ, గణపురం, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి, గోరుకొత్తపల్లి మండలాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శన తిలకించడానికి తీసుక రావలసినదిగా ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రదర్శనలను తిలకించడానికి వీక్షించడానికి రవాణా సౌకర్యమును ఏర్పాటు చేయవలసిందిగా కూడా ఆదేశించారు. కార్యక్రమము విజయవంతము చేయడానికి 13 కమిటీలను ఏర్పాటు చేస్తూ వారికి మరొకసారి సమావేశము నిర్వహించి బాధ్యతలను విధులను సక్రమంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా కమిటీ కన్వీనర్లు కోకన్వీనర్లు సభ్యులు బాధ్యతలు నిర్వహించవలసినదిగా ఆదేశించినైనది. ఇట్టి అవగాహన కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, సెక్టోరల్ అధికారులు రాజగోపాల్, లక్ష్మణ్, రమేష్ ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి శాంతినికేతన్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజేష్ కుమార్, డిసిఈబీ అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపుభద్రయ్య, మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రామాలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రి ఉత్తమ్ కు వినతి



పాలకవీడు, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలోని కోదండ రామాలయ అభివృద్ధికి రూ 10 లక్షల రూపాయల నిధులు మరియు, ఆలయ పూజారి నివాసగృహము మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఎన్ ఉత్తంకుమార్ రెడ్డికు మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు ద్వారా ఆలయ చైర్మన్ పేరూరు నాగయ్య వినతిపత్రం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కూరపాటి కోటయ్య, రామాలయ పూజారి జగదీషాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం

**- పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



ఆత్మకూరు, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపాడు జాతర సమీపంలో సంగెం, గీసుగొండ మరియు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో శుక్రవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శనివారం రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సంగెం, గీసుగొండ మండలాల పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. అలాగే కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పైలాన్ వద్ద నిర్వహించే సభకు బూత్ స్థాయి హాజరు కావాలన్నారు. టెక్స్టైల్ పార్క్ నిర్మాణంలో భూమి కోల్పోయిన 863 మంది రైతులకు డ్రా పద్ధతిలో ప్లాట్ నెంబర్లను ఇవ్వబోతున్నమని, టెక్స్టైల్ పార్కును సందర్శిస్తారని, గొర్రెకుంటలో బ్రాహ్మణ భవన్ ని ప్రారంభిస్తారని, అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద యెత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ కు నివాళులర్పించిన మంత్రి కలెక్టర్

**- పడమర కోటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల సమర్పణ**

వరంగల్ జిల్లా, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): బాబా సాహెబ్ డా.బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని 38వ డివిజన్ పడమర కోటలో గల డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద పూల మాల లు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ బైర బోయిన ఉమ దామోదర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఇస్సార్ ఖాన్

**నియోజకవర్గ అధ్యక్షులు సుమన్ రెడ్డి**
**సన్మానించిన రాష్ట్ర మంత్రి సీతక్క**



ములుగు, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ఇటీవల ఆన్లైన్ లో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గా మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన మహ్మద్ ఇస్సార్ ఖాన్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ములుగు వెంకటాపూర్ మండలం రామాంజపురం గ్రామానికి చెందిన మారం సుమన్ రెడ్డిలు ఎన్నిక కావడం తో ప్రజా భవన్ లో ఇరువురిని శాలువాతో ఘనంగా సన్మానించి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవలే జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం తో మీపైన మరింత బాధ్యత పెరిగింది అదేవిధంగా ములుగు గడ్డ పై యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాన ప్రతి గడపకు చేర్చే విధంగా పనిచేస్తు ప్రజలకు అందుబాటులో వుంటు ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యో విధంగా పని చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రెమ్ లచ్చుపటేల్, కన్నాయిగూడెము కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి జాడి రాంబాబు, మండల అధ్యక్షులు అప్సర్ పాషా, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ బైరిష్ తదితరులు పాల్గొన్నారు.

# కేయు పరీక్షల నియంత్రణ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన కెయు నాయకులు




హనుమకొండ కేయు, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిగా కామర్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్ ముదిరాజ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ పోస్ట్ డాక్టోరల్ ఫెల్లో అధ్యక్షులు డా. శ్రీశైలం ముదిరాజ్, జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు డా. మందా వీరస్వామి, డా.వడ్డేపల్లి మధు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ పాలమాకుల కొమురయ్య, ఎంఎస్ఎఫ్ మంద భాస్కర్,డా. మద్దిరాల మోహన్ రెడ్డి, ఎన్ఎస్యుఐ, కెయు నాయకులు మహమ్మద్ పాషా తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఉద్యోగాలు సాధించడానికి నైపుణ్యం అవసరం

**జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్**

ములుగు జిల్లా, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని యువత ఉద్యోగాలు సాధించడానికి కావాల్సిన నైపుణ్యాలను పెంచుకోవడానికి తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జ్ సంస్థ టాస్క్ ద్వారా డిసెంబర్ నెలలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు

జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. శుక్రవారం ఒక ప్రకటనలోతెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జి అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను మరియు ప్రభుత్వం అకాడెమియా ల మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ అని అన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్ %ఒ% గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవ తొ యువత ఉద్యోగాల సాధించడానకి కావాల్సిన నైపుణ్యాలను పెంచుకోవడానికి అవసరమైన స్కిల్ సెంటర్ ను డిసెంబర్ లో ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు దిగ్గజ సంస్థలో ఉద్యోగవకాశాలు కల్పించడానికి అవసరమైన నైపుణ్యాలు ఆంగ్లంలో మాట్లాడటం, ఇంటర్వ్యూలు ఎదుర్కొనేల, ఆత్మ విశ్వాసం, వ్యక్తిగత సామర్థ్యాలు పెంచడం, బృందాలు నడిపించగల నైపుణ్యాలను టాస్క్ శిక్షణా కేంద్రల ద్వారా నిరుద్యోగ యువతకు టెక్నికల్ నాన్ టెక్నికల్ కోర్సు శిక్షణ ఇవవనున్నట్ల ఇట్టి శిక్షణ తరగతులకు డిగ్రీ పూర్తి చేసిన యువత తేది. 15.12.2024 లోపు జిల్లా ఉపాధి కల్పన అధికారి, ములుగు జిల్లా కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.
ఇతర వివరాలకు
8886220324
9440348961 నెంబర్లకు సంప్రదించగలరు.

# ఈ నెల 9న తెలంగాణ బంద్..!

హైదరాబాద్: ఈనెల 9న తెలంగాణ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ములుగు జిల్లాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌కు నిరసనగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చినట్టు మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ స్పష్టం చేశారు. పోకలమ్మ వాగు వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో మొత్తం ఏడుగులు మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఇక అటు ఏటూరునాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏటూరునాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై మాకు అనుమానాలు ఉన్నాయని బాంబ్ పేల్చారు. ఫేక్ ఎన్‌కౌంటర్లు ఎప్పటికైనా తప్పే.. గతంలో కేసీఆర్ కూడా ఎన్‌కౌంటర్లకు ఒప్పుకోలేదన్నారు.

# భారాస నాయకుల అక్రమ అరెస్టులు అప్రజాసామ్యం

**– భారాస జిల్లా నాయకులు పోరిక గోవింద్ నాయక్**



ములుగు, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): శుక్రవారం ఉదయం ములుగు జిల్లా కేంద్రంలో భారాస నాయకులైన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మాజీ సర్పంచులు సాని కొమ్ము శిరీష అది రెడ్డి,ముదుతన పెల్లి మోహన్, మాజీ ఉప సర్పంచ్ కొమురా రెడ్డి మరియు తదితరులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ నిన్న హైదరాబాద్ లో మాజీ మంత్రి హరీష్ రావు గారిని పోలీసులు ఎలాంటి సరియైన కారణం చెప్పకుండా అక్రమ అరెస్టు చేసి నగరంలోని వివిధ పోలీసు స్టేషన్ లకు తిప్పుతూ భారాస నాయకులపైన పోలీసుల తీరు ప్రజసౌమ్య పద్ధతికి విరుద్ధంగా ఉందని అంతే కాకుండా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్సీ కవిత తదితర నాయకులను గచ్చిబౌలి స్టేషన్లో నిర్బంధించి తీరు అక్షేపనీయం అని ఇలాంటి చర్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పోలీసు స్టేషన్ కి కంప్లైంట్ చేయడానికి పోతే కంప్లైంట్ చేయడానికి వచ్చిన వ్యకి పైన కేసులు పెట్టడం,స్టేషన్లో ఉన్న వారిని కలవడానికి వెళితే అక్రమంగా నిర్భందించడం జరుగుతుంది అని,రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడడం మంచి పద్ధతి కాదు అని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రజా పాలన కాకుండా ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడిపిస్తుంది అని అన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాడాలి

**– అసమానతలు లేని సమాజం కోసంవిద్యార్థులు పాటుపడాలి**

**– ప్రొ. సుంకర జ్యోతి ప్రిన్సిపల్ ఆర్ట్స్ సైన్స్ కళాశాల**



హనుమకొండ, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): భారత దేశ రాజ్యాంగ నిర్మాత డా. బీ ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డిఎస్ఎ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో ఆ మహనీయుడికి ఘననివాళి అర్పించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమానికి డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ శ్రవణ్ అధ్యక్షత వహిస్తూ డా బీ.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని అందిపుచ్చుకొని విద్యాసంస్థల్లో అమలవుతున్న కుల అంతరాలను బద్దలు కొట్టి, కుల, మత, జాతి వివక్ష లేని సమాన విద్యకై పోరాడాలని విద్యార్థులకు పిలిపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా వచ్చిన యూనివర్సిటీ ఆర్ట్స్ %ఁ% సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకర జ్యోతి, తెలుగు విభాగం ఆచార్యులు చింతం ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ దేశంలో అన్ని రంగాలలో అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న అసమానతలు, ముఖ్యంగా నిచ్చెనమెట్ల కుల వ్యవస్థను ప్రశ్నించి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు లభించేలా స్వేచ్ఛ, సమానత్వం, స్వపరిపాలనకై పాటుపడేలా అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎ రాష్ట్ర కో-కన్వీనర్ గణేష్, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, నగేష్, కిరణ్, సంధ్య, గీతాంజలి, కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని డా. బీ ఆర్ అంబేద్కర్ కి నివాళి అర్పించారు.

# ఘనంగా డా. బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**– అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎనుముల కిషోర్**



ఆత్మకూరు, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా దగ్గర డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పార్టీలకు అతీతంగా వివిధ రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు, దళిత సంఘాల నాయకులు నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని అదేవిధంగా అన్ని వర్గాలకు సంబంధించినటువంటి సంపూర్ణమైన రిజర్వేషన్ల ఫలాలను పూర్తిగా తమకు దక్కుతున్నాయి అంటే అది డాక్టర్ అంబేద్కర్ యొక్క గొప్పతనమే అని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఈ వేడుకలలో ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు అజ్యపాగ లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోంబాబు, ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండలం ఉపాధ్యక్షులు కృష్ణ మాదిగ, సీనియర్ నాయకులు అజ్జపాగ మాసన్న,కర్రే శ్రీను,కట్టెల మిషన్ రాజు, గాలి పంపు శ్రీనివాసులు, హమాలి కొండన్న, హమాలి ఆంజనేయులు, వేణు, వివిధ దళిత సంఘాల నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణలో దుతరాష్ట్ర దుర్యోధన పాలన సాగుతుంది



చిన్నకోడూర్, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రాన్ని నిర్బంధపు దోమలకాండతో దృతరాష్ట్ర దుర్యోధన పాలనగా రేవంత్ రెడ్డి మార్చాడని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం చిన్నకోడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, పిఏసిఎస్ చెర్మాన్ ములకల కనకరాజు, వైస్ యంపిపి కీసరి పాపయ్యలతో కలసి కాముని శ్రీనివాస్ ప్రెస్ నోట్ విడుదల చేసి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలన నసాగిస్తున్నాడని ముఖ్యమంత్రి అయిననాటి నుండి అక్రమ అరెస్టులు నిర్బంధపు కాండ కొనసాగిస్తున్నాడని ప్రజల శ్రేయస్సును గాలికి వదిలి కేవలం ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ పైన ఆ పార్టీ అధినాయకుల పైన ముఖ్యంగా హరీష్ రావు పైన కక్ష సాధింపు చర్యలు చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనాడు తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డికి ఓట్లు వేసి మోసపోయామని కాంగ్రెస్ ముసుగులో ఉన్న తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అని గ్రహించలేక పోయామని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని వారు అన్నారు. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల గొంతుక హరీష్ రావుని రెండు రోజుల నుండి అక్రమంగా నిర్బంధిస్తున్నారని నిన్న అక్రమా అరెస్ట్ నేడు హౌస్ అరెస్ట్ చేస్తూ గొంతు నొక్కలని చూస్తున్నాడని ఇది సరైనది కాదని రేవంత్ రెడ్డి పంత మార్చుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గురుకుల విద్యార్థుల పైన దృష్టి పెట్టి పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాముని శ్రీనివాస్, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, ములకల కనకరాజు,కీసరి పాపయ్యలు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తా

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీర్వాదం బ్యాలెట్ పోరులో భారీ మెజార్టీతో వెంకటేష్ ముదిరాజ్ విజయం**



భూపాలపల్లి, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్తా. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సలహాలు సూచనలతో యువతను చైతన్యం చేసి మండల పరిధిలోని అన్ని గ్రామాల కమిటీలను ఎంపిక చేస్తాం. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా గణపురం మండల అధ్యక్షునిగా పోటీ చేయగా ఆ ఫలితాలను బుధవారం సాయంత్రం విడుదల చేసింది. ఈ ఎన్నికల్లో మెజారిటీ ఓట్లతో ఘనపురం మండల కేంద్రానికి చెందిన పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్ గెలుపొందడం జరిగింది. శుక్రవారం మండల కేంద్రానికి పలు అభివృద్ధి పనులకు విచ్చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన ల కార్యక్రమాలలో పాల్గొని అనంతరం వెంకటేష్ ముదిరాజ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ హోరాహోరీ పోటీలో తనకు యువతి, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు అండగా నిలిచి గొప్ప విజయాన్ని అందించారని తెలిపారు. ఈ విజయం గణపురం మండల యువతి, యువకుల విజయమేనని నిత్యం వారి సేవలో నిమగ్నం అవుతానని వెంకటేష్ ముదిరాజ్ తెలిపారు. గెలుపుకు సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆది నాయకత్వం ఆదేశానుసారం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమించాలి



దామెర, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): కుల వివక్షతకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాటం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపేందుకు కోసం నేటి యువత కృషి చేయాలని డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి పిలుపునిచ్చారు. అంబేద్కర్ 68వ, వర్ధంతి సందర్భంగా దామెర మండలం కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి డివైఎఫ్ఐ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల గడిచినప్పటికీ ఇంకా దేశంలో అసమానతలు కొనసాగు తూనే ఉన్నాయని, అట్టడుగు వర్గాలకు అభివృద్ధి నోచుకోవడం లేదని, కుల వివక్షత రూపాలు మారాయి తప్పితే, ఇంకా దేశంలో ఆర్థిక అసమానతలు కొనసాగుతుందని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేయడం వల్ల రిజర్వేషన్లను తుంగలోకి తొక్కే ప్రయత్నం చేస్తుందని, రిజర్వేషన్ల పట్ల చెడు ప్రచారం చేస్తున్నారని, అసమానతలు తొలగిపోయేంతవరకు, రిజర్వేషన్లు ఉండాల్సిందేనని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ తన జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించాడని, నేటి విద్యార్థులు ఎన్ని కష్టాలు వచ్చినా ఎదురుకోని నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ, చిరంజీవి మండల నాయకులు తేజ్ పాల్ , నక్క దీక్షిత్, ఎస్. సాయి కృష్ణ, డి.వరుణ్, శివకుమార్,రాజు పాల్గొన్నారు

# అంబేద్కర్ భవన్ నిర్మాణానికి బీఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి వినతి



శాయంపేట, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో అంబేద్కర్ భవన్ నిర్మించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి బహుజన సంక్షేమ సంఘం బీఎస్ఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగింది. బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మారపెల్లి క్రాంతికుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ ఎమ్మెల్యేకు శాయంపేట మండలంలో అంబేద్కర్ భవన్ తప్పకుండా నిర్మించాలని కోరారు. గత ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మరియు జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి పలుమార్లు భవనం కోసం విన్నవించినప్పటికీ వారు ఎప్పుడు పట్టించుకోలేదని తెలిపారు. అంబేద్కర్ భవన్ సబండ కులాలకు వర్గాలకు ప్రతీకగా నిలుస్తుందని విన్నవించారు. అంబేద్కర్ విశ్వ మేధావి అని ప్రపంచ దేశాలు కొనియాడుతూ ఆదర్శంగా తీసుకుంటున్నాయని అన్నారు. అంబేద్కర్ త్యాగాన్ని వృధా చేయకుండా ఆయన దారిలో ప్రతి ఒక్కరూ నడవాలని తక్షణమే శాయంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ నిర్మించాలని ఎమ్మెల్యే ను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తప్పకుండా శాయంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ నిర్మించుటకు చర్యలు తీసుకుంటానని తప్పకుండా, భవన్ ఏర్పాటు చేపిస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మారపల్లి క్రాంతికుమార్ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# జూనియర్ కాలేజ్ బాలికల, కేజీవిబీల అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో డోర్నకల్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాలికలు, కేజీవిబీ లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్, స్కూల్ లో పరిసరాలు డైనింగ్ హాల్, వంటగది, తరగతి గదులు, మరుగుదొడ్లు, స్టడీ రూమ్స్, లైబ్రరీ, క్రీడా మైదానం, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనో ప్రకారం నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు, వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిత్యవసర వస్తువులను జాగ్రత్తగా భద్రపరచాలని, వసతి గృహంలో నిరంతరం విద్యుత్తు సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టాకు వివరాల రిజిస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. విద్యార్థుల యొక్క ఆరోగ్య, మానసిక పరిస్థితులను గమనిస్తూ ఉండాలని, షెడ్యూలు ప్రకారము వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. హాస్టల్లో ప్రతినిత్యం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫుడ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు, జిల్లాలోని ప్రత్యేక అధికారులు నిత్యం పద్ధతి గృహాలను, అన్ని విద్యాసంస్థలను తనిఖీలు చేయాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం, విద్యలలో నిర్లక్ష్యం వాయిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలపాలని వినతి



పాలకవీడు, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, అప్పటి వరకు మినిమం పే స్కేల్ ఇవ్వాలని, అన్ని జిల్లాలలో శు క్రవారం రోజు 06-12-2024 నుండి జిల్లా స్థాయి నుండి, రాష్ట్ర స్థాయి వరకు సమ్మెను నిర్వహించాలని రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపు మేరకు పాలక వీడు మండల సమగ్ర శిక్ష(ఎస్ ఎస్ ఏ) ఉద్యోగులందరూ కలిసి సమ్మె చేయాలని నిర్ణయించుకొని, పాలకవీడు మండల విద్యాధికారి ఇంజమూరి. కాటయ్య కి, జడ్.పి.హెచ్.ఎస్ జాన్ పహాడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండ. లింగయ్యకి సమ్మె వినతి పత్రాన్ని అందించి తమ సమ్మెకు మద్దతు ఇవ్వాలని వారిని కోరినైనది. పాలకవీడు మండల విద్యా వనరుల కేంద్రం ముందు సమ్మెను కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా స్థాయి నాయకులు, కేజిబివి సిబ్బంది, సి ఆర్ పి లు,పి టీ ఐ లు, ఐ ఈ ఆర్ పి లు తదితరులు సమ్మెలో పాల్గొన్నారు.

# జెడ్పిహెచ్ఎస్ లో ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

**– అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు**

**– అంబేద్కర్ ఆశయాలను సాధించాలి**

**– ఎంఈఓ ఇంజమురి కాటయ్య**



పాలకవీడు, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): అంబేద్కర్ 68వ వర్ధంతి జడ్పిహెచ్ఎస్ పాలకీడు హెచ్ఎం, ఎంఈఓ ఇంజమురి కాటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడారు. అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని ఆయన కొనియాడారు. ప్రతి విద్యార్థి అంబేద్కర్ ఆశయాలు లక్ష్యాలు అనుగుణంగా భవిష్యత్తులో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్, స్వప్న, శ్రీనివాస్ రెడ్డి, సైదులు, సుభాషిని, రెహమతు, నరేష్, ఎమ్మార్పీఎస్ యువజన నాయకులు సతీష్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు విశ్వేశ్వర్





జనగామ జిల్లా, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు విశ్వేశ్వర్ విద్యా శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వివరిస్తూ జిల్లాలో పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమంతో పాటు గుణాత్మక విద్య అందించేందుకు చేపడుతున్న కార్యక్రమాల గురించి కమిషన్ సభ్యులకు వివరించారు. ఈ నేపథ్యంలో విద్యా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం చాలా చక్కగా పనిచేస్తుందన్నారు. సాంఘిక సంక్షేమ గురుకులం, కేజీబీవీలో విద్యార్థుల కోసం తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని, చాలా మంచి క్రమ శిక్షణ ఉపాధ్యాయుల్లో, విద్యార్థుల్లో గమనించానని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మంచి ఫలితాలను సాధిస్తున్నారని కొనియాడారు. విద్యార్థులకు అందించే ఆహారం పట్ల నాణ్యత ప్రమాణాలు సరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. కూరగాయలను నిల్వ ఉంచే ప్రాంతాలు, బియ్యం, వంట సరుకులన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. శుద్ధమైన నీరు అందించాలని, భోజనానికి ముందు తర్వాత చేతుల పరిశుభ్రత పాటించాలని, వీటితో పాటు వీలైతే వేడి నీటిని అందించేందుకు కృషి చేయాలని, దీంతో సీజనల్ గా వచ్చే జలుబు, జ్వరం రాకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు. వచ్చే పదవ తరగతి, ఇంటర్ బోర్డు పరీక్షల్లో మంచి ఫలితాలను సాధిస్తారని ఆకాంక్షించారు. అంతకుముందు జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో గల వివిధ పాఠశాలలను, భవిత, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, పరిశీలించారు. ముందుగా జ్యోతి రావు పులే రెసిడెన్షియల్ పాఠశాలలో ఉదయం అల్పాహారాన్ని పర్యవేక్షించారు. మెనూ ప్రకారం అందుతున్న భోజనం గురించి ఆరా తీశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి ఎలాంటి కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నారు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందుతుందా? అని అడిగి తెలుసుకున్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న పోషక పదార్థాల గురించి అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగుల కొరకు పనిచేస్తున్న భవిత కేంద్రాన్ని తనిఖీ చేసి, వారి కోసం చేపడుతున్న కార్యక్రమాల గురించి మండల విద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశ్రమ బాలిక గురుకుల పాఠశాల విద్యార్థినులతో మాట్లాడారు. అక్కడ అందుతున్న సదుపాయాల గురించి ఆరా తీయగా, పౌష్టిక ఆహారాన్ని అందించాలని, ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్య సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచించారు. అదే విధంగా జిల్లాకేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో చదువుతున్న ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులతో మాట్లాడారు. మంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, తదనుగుణంగా ప్రణాళికను రూపొందించుకొని ముందుకు పోవాలని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఎంచుకున్న లక్ష్యం బాగుండాలని, అప్పుడే విజయం సాధ్యమవుతుందని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎం. రమేష్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, సాంఘిక సంక్షేమ అధికారి విక్రమ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ప్రేమ కళ, జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, ఇంటర్ జిల్లా విద్యా అధికారి జితేందర్, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి చంద్రభాను, జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ లు బొమ్మరబోయిన శ్రీనివాస్, గౌసియా బేగం, నరసింహారావు, రమేష్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిషత్తు బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సంపత్, శ్రీకాంత్ రెడ్డి, ఏపీఓ శ్రీధర్, డిసిఇబి సహాయ కార్యదర్శి మెరుగు రామరాజు, వివిధ మండలాల విద్యా శాఖ అధికారులు కొమురయ్య, రాజేందర్, విష్ణుమూర్తి గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ లు శ్రీనివాసరావు, కుమారస్వామి, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ రక్షణకు కరాటే అవసరం

### రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

వరంగల్ జిల్లా, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): ప్రస్తుత సమాజంలో స్వీయ రక్షణ కోసం బాల బాలికలకు కరాటే విద్య అవసరమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం ఖిలా వరంగల్ లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షన్ ద్వారా బాలికల కొరకు ఏర్పాటుచేసిన స్వీయ రక్షణ శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తో కలిసి మంత్రి కొండ సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చట్టాలు ఎన్ని తెస్తున్న. షీ టీం లను నియమిస్తున్న బాలికలు, యువతులు, మహిళలపై దాడులు ఆగడం లేదని, ఇలాంటి పరిస్థితుల నుంచి బాలికలు తమకు తాము రక్షించేందుకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బాలికలపై జరుగుతున్న ఆకృత్యాలు సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేస్తున్నాయని, బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు, విపత్కర పరిస్థితుల్లో రక్షించుకోవడానికి కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు. బాలికలకు విద్యార్థి దశ నుండే ఆత్మరక్షణ విద్యలు నేర్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు కరాటే శిక్షణ కల్పించుటకు జిల్లా కలెక్టర్ కార్యాచరణ రూపొందిస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ కు దీటుగా నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులందరికి ఒకే చోట నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 20 నుండి 25 ఎకరాల విశాలమైన స్థలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ఏర్పాటు చేస్తున్నట్లు, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఈ పాఠశాలను ఏర్పాటు చేయుటకు ఇటీవల శంకుస్థాపక చేశామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ ప్రారంభం రోజునే రెండు జతల యూనిఫామ్ లు, టెక్ట్స్, నోట్ బుక్ లను అందించటం పాటు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం బాలిక విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం కావలసిన సౌకర్యాలు కల్పిస్తున్నదని మంత్రి తెలిపారు. బాలికలు ఇష్టపడి చదివి భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు. మహిళల ప్రాతినిథ్యం పెరుగుతున్న నేపథ్యంలో బాలికలను ఉన్నత విద్యలు చదివించాలని తల్లిదండ్రులను కోరారు. కౌమార దశలో ఉన్న బాలికలకు జీవిత నైపుణ్య విద్య మరియు ఇతర ఆరోగ్య సమస్యల పరిష్కారానికి స్నేహ క్లబ్ లు తోడ్పాటు అందిస్తాయని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న పాలన విజయవత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో గెలుపొందిన విజేతలకు మంత్రి శ్రీమతి కొండా సురేఖ, కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేసి, వారి ప్రసంగాలు విని విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపేలా ప్రోత్సహించారు. అంతకుముందు స్వీయ రక్షణ కోసం బాలికలు మార్షల్ ఆర్ట్స్ లోని పంచులు మరియు కిక్ లను ఉపయోగించి ప్రదర్శించిన తీరు ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలలో కరాటే కాంపిటీషన్లో గెలుపొందిన వారికి మంత్రి కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్ ఉమా దామోదర్, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): సొసైటీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ అధికారులు కేవలం పశువులకు వ్యాక్సినేషన్ ఇవ్వడం, వాటి సంఖ్య నమోదు చేయడం మాత్రమే కాకుండా పాడిపరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో గ్రామంలో ఎన్ని పశువులు ఉన్నవి పాడి పరిశ్రమలు నెలకొల్పితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది అనే ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. అజోల్ల పెంపకం, పశుగ్రాసం పెంపకం పై దృష్టి సారించి వృద్ధి చేయడానికి కృషి చేయాలని ఆయన అన్నారు.డిసిసిబి మరియు నాబార్డ్ వారి సహకారంతో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. మత్స్య శాఖ అధికారులు ఆసక్తిగల మహిళలకు చేపల పెంపకం పై శిక్షణ ఇవ్వడం మరియు నాబార్డ్ ద్వారా చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు రుణ సహాయం అందించవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలో మొక్కజొన్న పండించే ప్రాంతాల్లో మొక్కజొన్న ఆకుల ద్వారా దానా తయారీ పరిశ్రమల స్థాపనకు ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు చేపల పెంపకం మరియు దానా తయారీ పరిశ్రమలపై అవగాహన కల్పించాలని అన్నారు. డిసిసిబి మరియు నాబార్డ్ తమ పరిధిలో నూతన ఆలోచనలను పెంపొందించడంతోపాటు నూతన పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుల క్రింద పత్తి విత్తనాల నుండి ఆయిల్ సేకరణ పరిశ్రమ, చేపల దాన తయారీ పరిశ్రమ, పాడి పరిశ్రమ మరియు కమ్యూనిటీ పశువుల షెడ్ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మత్స్య శాఖ అధికారులు జిల్లాలో 150 చేపల పెంపకం యూనిట్ లో స్థాపనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సొసైటీల అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షీద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ ఖాన్, డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ (నాబార్డ్ )మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మానసిక శారీరక జ్ఞానాన్ని అవగాహన చేసుకోవాలి


### సమాజంలో ప్రజల మధ్య శాంతిని నెలకొలపాలి – అలరించిన, ఆలోచింపచేసిన ఇంపాక్ట్ మోటివేషనల్ మ్యాజిక్ షో



నేరేడుచర్ల, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ శిక్షకులు మెజీషియన్ శ్రీకాంత్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ప్రదర్శించిన మ్యాజిక్ షో విద్యార్థులను అలరించడంతో పాటు ఆలోచింపజేసింది. ఇంపాక్ట్ ట్రైనర్ బాలసురక్ష వాలంటీర్ వీరవల్లి శ్రీలత మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం విలువలతో కూడినవిద్య పెంపొందేలా ఇంద్రజాల ప్రదర్శన ద్వారా తరగతులు అందిస్తున్నామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పేద పిల్లలు అధికంగా గల ప్రభుత్వ పాఠశాలల్లో 5 నుండి 10వ తరగతి వరకు విద్యనభ్యసించే విద్యార్థినీ, విద్యార్థులకు మ్యాజిక్ షో ద్వారా గోల్ సెట్టింగ్, మెమరీ టెక్నిక్స్, ఈజీ మాథ్స్ స్టడీ టెక్నిక్స్ లపై సంపూర్ణ అవగాహన కలిగించేలా అద్భుతమైన కార్యక్రమాల ద్వారా మనసుకు హత్తుకునేలా అవగాహన కల్పించడం అభినందనీయమని పిల్లలందరూ ఎంతో ఉత్సాహంగా కార్యక్రమాన్ని తిలకించారనీ పిల్లలకు మంచి అవగాహన కల్పిస్తూ మ్యాజిక్ షో చేయటం అనేది గొప్ప విషయం అన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషీద్ ఖాన్ జానకి రాములు వెంకటేశ్వరరావు నరసింహారావు మాధవి నాగమణి వెంకటేశ్వర్లు భానుమతి వెంకటరెడ్డి యాదగిరి బాలు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు లాల్ సాహెబ్ విజయలక్ష్మి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# బస్తీ దావకాన, జిఎంహెచ్ లోని వెల్నెస్ సెంటర్ల తనిఖీ





హనుమకొండ జిల్లా, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య శుక్రవారం పూరిగుట్టలోని బస్తీ దావకాన మరియు జిఎంహెచ్ లోని వెల్నెస్ సెంటర్లను తనిఖీ చేశారు. పూరిగుట్ట బస్తి దావకానలో ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించి చికిత్స కోసం వచ్చిన వారితో మాట్లాడటం జరిగింది. పట్టణ పరిధిలోని స్లమ్మిరియాలలో ప్రజలకు మెరుగైన సేవలందించే లక్ష్యంతో ప్రారంభించిన బస్తీ దావకాన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని మందుల కొరత లేకుండా చూడాలని అలాగే ఆరోగ్యానికి సంబంధించిన అవగాహన కూడా వారికి కలిగించాలన్నారు .అలాగే సాయి సేవ ట్రస్ట్ వారునిర్వహిస్తున్న ఓల్డ్ ఏజ్ హోం సందర్శించి అక్కడ ఉన్న వృద్ధులతో మాట్లాడి వారికి అవసరమైనటువంటి సేవలు అందించాలని వైద్యాధికారికి సూచించారు. హనుమకొండ ప్రసూతి ఆస్పత్రి ఆవరణలో ఉన్న ఎంప్లాయిస్ అండ్ జర్నలిస్ట్ వెల్నెస్ సెంటర్ ను సందర్శించి అక్కడ ప్రతి విభాగాన్ని పరిశీలించారు .ఓపిలో అందుతున్న సేవలను అలాగే ఫార్మసీలో అందుబాటులో ఉన్న మందులను స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందుల కొరత లేదని ,గైనకాలజీ డెంటల్ ,రేడియాలజీ ,కార్డియాలజీ సేవలు అందిస్తున్నారని, ముగ్గురు మెడికల్ ఆఫీసర్లలో ఒకరు ప్రసూతి సెలవులో ఉండగా ఇద్దరు ఉద్యోగానికి రిజైన్ చేశారని ,జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఒక మెడికల్ ఆఫీసర్ని తాత్కాలికంగా డిప్యూటేషన్ పై పంపించడం జరిగిందని ఈహెచ్ఎస్ నియమాలక అనుగుణంగా ఇద్దరు మెడికల్ ఆఫీసర్లను భర్తీ చేయడం జరుగుతుందన్నారు .రిటైర్డ్ అయిన ఉద్యోగులు ,జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులతో మర్యాదగా వ్యవహరిస్తూ వారికి అవసరమైన సేవలు మరియు ఫాలోఅప్ సేవలు అందించాలని డాక్టర్లు మరియు సిబ్బందిని ఆయన ఆదేశించారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### మంద నరేష్ ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు



హనుమకొండ కేయు, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): శుక్రవారం రోజున అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కాకతీయ యూనివర్సిటీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ ఈ దేశంలో కొంతమంది మతోన్మాద శక్తులు అగ్రవర్ణాలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని హేళన చేసి మాట్లాడుతున్నారు అని అన్నారు. భారత రాజ్యాంగం జోలికి వచ్చిన భారత రాజ్యాంగాన్ని మార్చాలని చుసిన ఊరుకునేది లేదని మంద నరేష్ అన్నారు అంబేద్కర్ భారత దేశంలో గొప్ప వ్యక్తిగా భారత రాజ్యాంగం రాసి ఎంతోమంది పేద ప్రజా బ్రతుకుల్లో వెలుగులు నింపిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. గొప్ప సంఘసంస్కర్తగా, రాజ్యంగా నిర్మాతగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన గొప్ప మహనీయుడు. ఆయన వర్ధంతిని స్మరించుకుంటూ ఎంతోమంది ఈరోజు ఆయనను గొప్ప వ్యక్తిగా పూజిస్తున్నారు. ఎన్నో కుల అసమానతల నుండి విముక్తి కోసం పోరాడిన గొప్ప వీరుడు. ఆయన అనుభవించిన చీకటి బ్రతుకులలో నుండి మనలను విడిపించడం కోసం పోరాడిన యోధుడు. నిమ్న వర్గాల ఆశాజ్యోతి. ఈ రోజు మనం ఆయనను స్మరించుకుంటూ ఆయన ఆశయాల వైపు అడుగులు వేస్తూ ముందుకు సాగాలి. ఈరోజు భారతదేశంలో ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ ఇచ్చిన గొప్ప వరంగా చెప్పవచ్చు. ఈయన చేసిన గొప్ప కృషి నీ స్మరించుకుంటూ ఆయన వర్ధంతిని జరుపుకోవడం జరుగుతుంది అన్నారు. నేటితరం యువత విద్యార్థులు ఆయన ఆశయాల కోసం ముందుకు నడవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు దూడపాక నరేందర్ ప్రధాన కార్యదర్శి బండారి పృథ్వీ రాజ్ ఉపాధ్యక్షులు హర్షం చరణ్ ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు విష్ణు రందీప్ అరవింద్ సునీల్ కిరణ్ చైతన్య అజయ్ సాయికిరణ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడం హర్షనీయం

### – బహుజన సామాజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున



నేరేడుచర్ల, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రా ప్రతికకు గుర్తుగా రేవంత్ రెడ్డి సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడం సంతోషమని అలాగే తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి ప్రాధాన్యత ఇస్తున్నందుకు గాను బహుజన సామాజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున సంతోషం వ్యక్తం చేశారు అలాగే పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఎప్పుడు కూడా తెలంగాణ తల్లి విగ్రహాల గురించి పట్టించుకోలేదని ఉద్యమకారులను అవమానించారని భీఆర్ఎస్ పార్టీ నాయకులకు అధికారం తప్ప ప్రజా శ్రేయస్సు మీద ధ్యాస లేదని కేవలం వారికి అధికార దాహం తప్ప మరేమీ లేదని ప్రజలు నమ్మి కేసీఆర్ ని చట్టసభకి పంపిస్తే కనీసం ప్రజల తరఫున ప్రశ్నించే నైతిక విలువను మరిచాలని వారు కొనియాడారు.

# అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



పరకాల, డిసెంబర్ 06 (తీన్మార్ న్యూస్): రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా హన్మకొండ జిల్లా పరకాలలో పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వారు మాట్లాడుతూ ఎంత ఎక్కువ కాలం బతికామన్నది ముఖ్యం కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం, అంబేద్కర్ దళిత కుటుంబం నుంచి వచ్చి భారత రాజకీయాల్లో అత్యంత ప్రధాన నాయకునిగా ఎదిగారు భారత రాజ్యాంగం సృష్టించి అందరివాడే నిలిచాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ మండల అధ్యక్షులు గోవింద్ సురేష్, మున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీను, సీనియర్ నాయకులు మడికొండ శ్రీను, ఏకు రవికుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, సోషల్ మీడియా ఇన్చార్జ్ బొచ్చు జెమిని, నాయకులు కొయ్యడ చందర్, గొట్టే రమేష్, బొచ్చు రవి, బొచ్చు బాబు, మడికొండ సంపత్, బొచ్చు సంపత్, బొచ్చు అనిల్, తదితరులు పాల్గొన్నారు

# షెడ్యూల్ ప్రకారమే ఉద్యోగాల భర్తీ

**- కమిషన్‌పై నమ్మకంతో పరీక్షలు రాయండి**
**- బాధ్యతల స్వీకరణ సందర్భంగా టీజీపీఎస్సీ చైర్మెన్ బుర్రా వెంకటేశం**



హైదరాబాద్: రాష్ట్రంలో ఎప్పటికప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడంతో పాటు భర్తీ ప్రక్రియను వేగంగా, పారదర్శకంగా చేపడతామని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) చైర్మెన్ బుర్రా వెంకటేశం అన్నారు. హైదరాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో చైర్మెన్‌గా ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీజీపీఎస్సీలో వాళ్లు తెలుసు, వీళ్లు తెలుసంటూ, ఉద్యోగం ఇప్పిస్తామంటే ఎవరిని నమ్మకుండా వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని నిరుద్యోగులకు సూచించారు. అలాంటి పైరవీకారులెవరైనా కమిషన్ కార్యాలయంలో ఉంటే వెంటనే తప్పుకోవాలని హెచ్చరించారు. ఫిర్యాదుల కోసం త్వరలో టోల్‌ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. ”ఐఏఎస్ నా కల. నేను ఉద్యోగానికి సన్నద్ధం అయ్యే సమయంలో నాపై నమ్మకంతో చదివి ఉద్యోగం సాధించానే తప్ప ఎవరినీ నమ్మలేదు. కష్టపడి చదివి సివిల్ సర్వీసెస్‌లో 15వ ర్యాంక్ సాధించాను. కమిషన్‌పై మరింత నమ్మకం కలిగేలా యూపీఎస్సీ తరహాలో పనిచేస్తాం. నిరుద్యోగ అభ్యర్థుల కోసం మూడున్నరేండ్ల సర్వీస్‌ని వదులుకుని టీజీపీఎస్సీ బాధ్యతలు స్వీకరించారు. అభ్యర్థులు కష్టపడి పరీక్షలు రాస్తే విజయం సాధిస్తారు”నిరుద్యోగులకు ఈ సందర్భంగా ఆయన దిశానిర్దేశం చేశారు.

# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

జగిత్యాల: ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశ పెడుతూ వారికి పెద్ద పీట వేస్తున్నదని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల కొత్త బస్టాండ్ ప్రాంతంలో ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాలను జగిత్యాల ఆర్టీసీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ జి. సునీత నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈసందర్బంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని అన్నారు. కార్మికుల సంక్షేమం,ఆర్టీసీ పరిరక్షణకు, ప్రయాణికుల సౌకర్యానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత ఆర్టీసీ కార్మికులపై ఉందని అన్నారు. ప్రతి గ్రామానికి బస్ సర్వీస్ ప్రారంభించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తోందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో అధికారంలో రాగానే పేదల సంక్షేమం కొరకు,ఇప్పటికే పలు గ్యారంటీలను అమలు చేశామని అన్నారు. ఎన్నికల్లో గెలిచిన రెండు రోజుల్లోనే మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచామన్నారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా 200 వందల యూనిట్ల వరకు విద్యుత్ పై జీరో బిల్ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్ లో జీరో టికెట్ మాదిరిగా, జీరో కరెంటు బిల్లు ఇస్తున్నామని,గతంలో 500రూపాయలు ఉన్న సిలిండర్ ధరకే,నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే ధరకు ప్రజలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు జగిత్యాల డిపో మేనేజర్ సునీత , కోరుట్ల డిపో మేనేజర్ , మెట్పల్లి డిపో మేనేజర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెసు కీలకపాత్ర పోషించాలి

**- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**- పార్టీ బలోపేతానికి యూత్ నాయకులు కృషిచేయాలి**
**- యూత్ కాంగ్రెస్ నాయకులకు విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిల పిలుపు**

జగిత్యాల ప్రతినిధి ;రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యూత్ కాంగ్రెసు నాయకులదేనని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రి, కాంగ్రెసు సీనియర్ నేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిలు అన్నారు. జగిత్యాల ఇందిరభవన్ లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. తాటిపర్తి వినూత్న రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు బీరం రాజేష్, జగిత్యాల అసెంబ్లీ అధ్యక్షులు నల్ల స్వామిరెడ్డి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు తాటిపర్తి పరిక్షిత్ రెడ్డి, తదితరులు యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించగా వారిని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు మాట్లాడుతూయువజన కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పని చేసి పార్టీ పటిష్ఠతకు పాటుపడాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో యూత్ కాంగ్రెస్ ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. అర్హులైన పేదవారికి అప్ ద్వారా ఇందిరమ్మ ఇళ్లకోసం దరఖాస్తు చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యువజన నాయకులకు లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి లు పిలుపునిచ్చారు. దేశంలోనే ఏ రాజకీయ పార్టీ రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయలేదని చెబుతూఆనాడు సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ గా నిర్ణయం తీసుకొని దేశంలో రైతాంగానికి లక్ష రూపాయలు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. మళ్లీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేశారని అన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు ఇతర రాష్ట్రాలలో బిజెపి కానీ ఇతర ఏ పార్టీ కూడా అమలు చేయడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు,నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు,అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అమలుచేస్తూ ప్రజల విశ్వాసాన్ని చురగొంతున్నదని లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, నాయకులు గాజంగి నందయ్య,చరిష్మా రెడ్డి, బండ శంకర్,నక్క జీవన్, రఘువీర్ గౌడ్, గుండా మధు, ఎన్నం మదూకర్ రెడ్డి, కొంద్ర రామచంద్రారెడ్డి,కృష్ణహరి, జితేందర్ యాదవ్, బేతి శంకర్ రెడ్డి, వేముల సుభాష్,మహేందర్ రెడ్డి, సుభాష్,పిప్పరి అనిత, నాగిరెడ్డి రజిత తదితరులు పాల్గొన్నారు.

# శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి..

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-విద్యార్థులు క్రీడల్లో రాణించాలి.. పతకాలు సాధించాలి**
**- బీసీ వసతి గృహ విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందించిన కలెక్టర్**



ఖమ్మం : క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ఆడిన వారే భవిష్యత్‌లో రాణిస్తారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం సర్ధార్ పటేల్ స్టేడియంలో వసతి గృహాల విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతుల ప్రదానంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, విజేతలకు, జ్ఞాపికలు బహుమతులను ప్రదానం చేసి విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖీ ముచ్చటించారు..మీ అందరికీ అన్నగా చెప్పుతున్న అంటూ కలెక్టర్ మాట్లాడారు.. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలన్నారు. విద్యార్థు లను పోటీ ప్రపంచంలో పోటీపడేలా ఉపాధ్యాయులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. బాల బాలికలు ఆత్మ విశ్వాసంతో చదువు పైన శ్రద్ధ పెట్టి లక్ష్యం లో విజయం సాధించాలన్నారు. నేటి తరం విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనన్నారు. పాఠశాల స్థాయిలోనే బాలికలు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు. క్రీడా ప్రతిభను బయటి ప్రపంచానికి పరిచయం చేసేందుకు క్రీడా పోటీలను నిర్వహించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, నాకు కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులంటే మక్కువ ఎక్కువని తెలిపారు. క్రీడల ప్రాముఖ్యత ఎలా ఉంటుందో తనకు తెలుసునని కలెక్టర్ అన్నారు. క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. విజేతలకు పతకాలు అందజేసి, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా న్యాయమూర్తికి అన్యాయం

న్యూఢిల్లీ: ఎవరికైనా అన్యాయం జరిగితే కోర్టు కెళతారు. అక్కడ న్యాయమూర్తి ముందు తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ.. న్యాయం చేయమని విన్నవించుకుంటారు. కానీ న్యాయమూర్తులకే అన్యాయం జరిగితే. ఇలాంటి ఒక కేసు దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టుకు చేరింది. తమకు అన్యాయం జరిగిందంటూ కొందరు మహిళా న్యాయమూర్తులు సుప్రీం కోర్టులో కేసు వేశారు. ఆ మహిళా న్యాయమూర్తులు మరెవరో కాదు హై కోర్టులో జడ్జీలు కావడం మరింత ఆందోళన కలిగించే అంశం. ఈ కేసు విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు మహిళా న్యాయమూర్తి జస్టిస్ బివి నాగరత్న హై కోర్టు, రాష్ట్ర న్యాయ శాఖ మహిళా న్యాయమూర్తుల పట్ల వివక్ష చూపిందంటూ తీవ్రంగా విమర్శలు చేశారు. మధ్య హైకోర్టులో న్యాయమూర్తులుగా విధులు నిర్వహించే అయిదుగురు ప్రొబేషన్ (ఉద్యోగంలో చేరిన కొత్తలో) మహిళా జడ్జీలను పనితీరు సరిగా లేదని రాష్ట్ర న్యాయ శాఖ వారిని జూన్ 2023లో ఉద్యోగం నుంచి తొలగించింది. దీంతో ఆ అయిదుగురు మహిళా జడ్జీలు నవంబర్ 2023లో తమను అన్యాయంగా ఉద్యోగం తొలగించారని సుప్రీం కోర్టుకు వెళ్లారు. కేసు విచారణలో ఉండగా.. ఆగస్టు 2024లో ఈ అయిదుగురిలో నలుగురిని మధ్య ప్రదేశ్ హై కోర్టు తిరిగి ఉద్యోగంలోకి చేర్చుకోవాలని నిర్ణయించింది. కాని వీరిలో నలుగురిని మాత్రమే తిరిగి అపాయింట్ చేసుకుంది. దీంతో ఆ అయిదు జడ్జి అదితి కుమార్ శర్మ తిరిగి సుప్రీం కోర్టుకు వెళ్లారు. ఈ క్రమంలో మధ్యప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ, హై కోర్టు నిర్వహణ అధికారులు కూడా ఈ కేసులో ప్రతివాదులుగా చేరారు. 2019-20 సంవత్సరంలో ఉద్యోగంలో చేరిన జడ్జి అదితి కుమార్ శర్మ పనితీరు ముందు చాలా బాగుండేదని, కానీ ఆ తరువాతి సంవత్సరాలలో ఆమె పర్‌ఫార్మెన్స్ రేటింగ్ వెరీ గుడ్ నుంచి గుడ్, గుడ్ నుంచి యావరేజ్, పూర్ గా దిగజారిందని హై కోర్టు నిర్వహణ అధికారులు తెలిపారు. ఈ పర్‌ఫార్మెన్స్ రేటింగ్ జడ్జి ఎన్ని కేసుల్లో విచారణ జరిపారు.. విచారణ త్వరగా పూర్తి చేశారు అనే అంశాలను బట్టి నిర్ధారణ చేయడం జరిగిందని తెలిపారు. జడ్జి అదితి కుమార్ శర్మ అతి తక్కువ కేసులు విచారణ చేశారని.. ఈ కారణంగానే ఆమెపై చర్యలు తీసుకోవాల్సిందిగా న్యాయ శాఖకు సిఫార్సు చేయడం జరిగిందని వివరించారు. మరోవైపు అదితి కుమార శర్మ తాను ఆ సమయంలో గర్భవతి అని, అందువల్ల సెలవుపై ఉన్నానని తెలిపింది. పైగా తనకు గర్భస్రావం జరిగి బిడ్డ చనిపోవడంతో తిరిగి ఉద్యోగంలో చేరడంలో ఆలస్యం జరిగిందని.. పైగా ఆ సమయంలో తాను మానసికంగా దుఖంలో ఉన్నానని తెలిపింది. తాను ఉద్యోగం చేసిన 4 సంవత్సరాలలో తన సర్వీసుపై ఎటువంటి మచ్చ రాలేదని వాదించింది. ఇరువైపు వాదనలు విన్న సుప్రీం కోర్టు ధర్మాసనం హై కోర్టు తీరుపై మండిపడింది. ముఖ్యంగా విచారణ చేసిన ద్విసభ్య ధర్మాసనంలో జస్టిస్ బివి నాగరత్న మధ్య ప్రదేశ్ హై కోర్టు నిర్వహణ అధికారులను తప్పుబట్టారు. “ఒక మహిళ గర్భవతి అయితే సందర్బంలో ఆరోగ్య కారణాల రీత్యా ఆమె సెలవు తీసుకోవడం ఆమె హక్కు. ఆ సమయంలో ఆమె ప్రొబేషన్ పనితీరుని నిర్ధారించడం చాలా అన్యాయం. పైగా ఆమెకు గర్భస్రావం జరగడంతో బిడ్డ చనిపోయి శారిరకంగా, మానసికంగా వేదనలో ఉంది. మహిళలకు శారీరకంగా కొన్ని సమస్యలుంటాయని వాటిని కూడా పరిగణనలోకి తీసుకోకుండా ప్రొబేషన్ పనితీరుని నిర్ధారించడం మహిళల పట్ల వివక్ష చూపడమే అవుతుంది. పురుషులకు కూడా ఇలాగే రుతుక్రమం అయితే తెలిసేది. ఆమెను ఈ కారణాలతో ఉద్యోగంలో నుంచి తొలగించడం వ్యక్తిగత స్వేచ్ఛ, సమానత్వం హక్కులను కాలరాయడమే అవుతుంది”. అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

# కోల్ బెల్టులో దిగిన పి.ఆర్.ఓలు...

**- లోకల్ పాఠశాలలతో మూలకత్..**
**- అరచేతిలో స్వర్గం చూపించేలా ప్రచారాలు..**
**- తమ కళాశాలలో చేరితే బంగారు భవిష్యత్తు అంటూ మెప్పించే ప్రయత్నాలు..**

గోదావరిఖని: తమ కళాశాల... స్టేట్ లోనే టాప్ వన్ పొజిషన్లో ఉంది ... ఉత్తమ ర్యాంకులు.. ఉత్తమ విద్యా బోధన కు పెట్టింది పేరు తమ కళాశాలనే... మీరు ఊ అనండి.. మీ పిల్లల బంగారు భవిష్యత్తు మా చేతుల్లో పెట్టండి... నార్మల్ టీచింగ్... ఏసీ టీచ్చింగ్ అంటూ రెండు విధాలుగా ఉన్నాయి... మీరు ఎంత తొందరగా అడ్మిషన్ అయితే అంతా మంచిది... అంటూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను బుట్టలో వేసుకునేందుకు పి ఆర్ ఓ లు రంగంలోకి దిగారు. హైదరా బాద్, విజయవాడ, హనుమకొండ, కరీంనగర్ తదితర ప్రాంతాలలోని కార్పొరేట్ కళాశాలలకు చెందిన పీఆర్వోలు ఎప్పటిలాగే గోదావరిఖని క్షేత్రంలో అడుగుపెట్టారు. ఇక్కడ సింగరేణి, ఎన్ టి పి సి, కేశ రాం, బి థర్మల్ తదితర భారీ పరిశ్రమలకు నిలయంగా ఉండడంతో పిల్లల చదువు కోసం ఎన్ని లక్షలు అయినా దరపోస్తారని ప్రగాఢ నమ్మకంతో ఆయా కళాశాలలకు చెందిన పీఆర్వోలు ప్రతి ఏటా ఈ ప్రాంతానికి వచ్చి విద్యార్థులను అడ్మిషన్ల పేరుతో బుట్టలో వేసుకోవడం అనవైతిగా వస్తుంది. తర్వాత అడ్మిషన్లు పూర్తయ్యాక పి ఆర్ ఓ లు పలాయనం చిత్తగిస్తారు. ఇక నగరాలకు వెళ్లి ఆయా కళాశాలలో చేరే విద్యార్థులకు చుక్కలు చూపించడం పరిపాటే. ఇప్పుడు కూడా అదే పరిస్థితి మొదలవబోతోంది. పదవ తరగతి పరీక్షలు పూర్తి కాగానే ఆయా ప్రాంతాల నుంచి పిఆర్వోలు ఇక్కడికి చేరుకొని ముందుగా నగరంలోని హై స్కూల్ యాజమాన్యాలతో ములక్కాత్ అవుతున్నారు. మీ స్కూలు నుంచి ఇంతమంది అడ్మిషన్లు ఇస్తే మీకు కూడా కమిషన్ ఇస్తామంటూ నజరాణాలు ప్రకటిస్తున్నారు. ఇక పాఠశాల యాజమాన్యం నుంచి విద్యార్థుల అడ్రస్సులు, చిరునామాలు తీసుకొని నేరుగా భారీ ఇండ్ల వద్దకే వెళ్లి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి.. తమ కళాశాలలో చేరితే మీ పిల్లల భవిష్యత్తు ఎంతో బాగుంటుందని, ఇప్పటివరకు తమ కళాశాల నుంచి ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లుగా స్థిరపడ్డారని మాయ మాటలు చెబుతూ తల్లిదండ్రులను పక్కదోవ పట్టిస్తుంటారు. అక్కడితో ఆగకుండా ప్రతిరోజు ఫోన్ చేస్తూ తమ కళాశాలలో చేరాలంటూ చివరకు ఎలాగోలా ఒప్పించి అడ్మిషన్ తీసుకొని వెళ్ళిపోతారు. తీరా కళాశాల ప్రారంభమయ్యాక చేసేదేమీ లేక పిల్లలను తీసుకువెళ్లి ఆ కళాశాలలో చేర్పించడం షరా మామూలే. ఇక అసలు డ్రామా ఇక్కడి నుంచే మొదలవుతుంది. అడ్మిషన్లు తీసుకున్న పిఆర్వోలు అక్కడ కనిపించరు. వాళ్ళు చెప్పిన ఆర్భాటాలు అక్కడ ఏ మాత్రం ఉండవు. పిల్లలను చేర్పించి వచ్చాక నెలరోజులు గడిచాక ఇక కళాశాల యాజమాన్యం నుంచి ఫీజులు పేరుతో వేధింపులు మొదలవుతాయి. అటు చూస్తే హాస్టల్ లో కూడా సరైన భోజనం ఉండగా పిల్లలు అనారోగ్యాల బారిన పడుతుంటారు. పోనీ విద్యార్థులను తీసుకొని వద్దామంటే టీసీలు ఇవ్వకుండా వేధిస్తుంటారు. గత్యంతరం లేక తల్లిదండ్రులు రెండేళ్లపాటు ఆ కళాశాల యాజమాన్యం వేధింపులను భరించాల్సి ఉంటుంది. మొదట చెప్పిన ఫీజుల కంటే తర్వాత అదనంగా మరింత ఎక్కువగా వసూలు చేస్తుంటారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండాలంటే పిఆర్ఓ లను ముందుగా ఇక్కడనే అడ్డుకోవాలంటూ స్థానికులు కోరుతున్నారు.

# అల్లు అర్జున్, సంధ్య థియేటర్ యాజమాన్యంపై కేసు

**- తొక్కిసలాటకు థియేటర్ యాజమాన్యమే కారణం**
**- మహిళ మృతికి కారకులపై కఠిన చర్యలు : సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్ష్ యాదవ్**

ముషీరాబాద్: సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటకు సినీ హీరో అల్లు అర్జున్, థియేటర్ యాజమాన్యం, హీరో వ్యక్తిగత సిబ్బంది కారణమని, వారిపై కేసులు నమోదు చేశామని సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్ష్ యాదవ్ తెలిపారు. బుధవారం పుష్ప-2 సినిమా విడుదల సందర్భంగా హైదరాబాద్‌లోని చిక్కడపల్లి ఆర్టీసీ క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్‌కు సినీ హీరో అల్లు అర్జున్ వచ్చిన సమయంలో జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతిచెందిన విషయం విదితమే. ఆమె కొడుకు పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనపై గురువారం రాత్రి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ రమేష్ కుమార్‌తో కలిసి సెంట్రల్ జోన్ డీసీపీ సమావేశంలో మాట్లాడారు. సంధ్య థియేటర్‌లో పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో షెడ్యూల్ వేయడంతో భారీగా అభిమా నులు వచ్చారని తెలిపారు. హీరో అల్లు అర్జున్ వస్తున్నారని తెలియడం తో ప్రేక్షకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో థియేటర్ గేట్లను తోసు కుంటూ లోపలికి చొచ్చుకొని వెళ్లారన్నారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరగడంతో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి(35), ఆమె కుమారుడు 13 ఏండ్ల శ్రీతేజ్ కింద పడగా.. జనం కాళ్ల మధ్య నలిగిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారని తెలిపారు. వెంటనే పోలీసులు వారికి సీపీఆర్ చేసి ఆస్పత్రికి తరలించినా.. రేవతి మృతిచెందిందని చెప్పారు. శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన చికిత్స అందిస్తు న్నారని తెలిపారు. సంధ్య థియేటర్‌లో రద్దీని నివారించడానికి థియేటర్ యాజ మాన్యం భద్రతకు సంబంధించి ఎలాంటి అదనపు నిబంధనలూ పాటించ లేదన్నారు. యాజమాన్యానికి నటీనటుల రాక గురించి సమాచారం ఉన్నప్పటికీ ప్రత్యేక ప్రవేశం లేదా నిష్క్రమణ ఏర్పాట్లు చేయ లేదన్నారు. అయినప్పటికీ అల్లు అర్జున్ వ్యక్తిగత భద్రతతో థియేటర్లోకి వచ్చారని.. అప్పటికే అక్కడ గుమిగూడిన ప్రజలందరూ ఒక్కసారిగా అతనితో పాటు లోపలికి వెళ్లడంతో వ్యక్తిగత సిబ్బంది ప్రజలను నెట్టడం ప్రారంభిం చారన్నారు. దాంతో తీవ్ర తోపులాట జరిగి మహిళ మృతికి కారకులయ్యా రన్నారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ 105,118(1) తీ/ష 3(5) బీఎన్ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. థియేటర్ లో ఒక వ్యక్తి మరణంతోపాటు ఇతరులు గాయపడటానికి దారితీసిన పరిస్థితులకు కారణమైనఅందరిపైనా చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామ న్నారు.

# జిల్లాల్లో అంతర్ పంటగా గంజాయి...

అదిలాబాద్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సాగు జోరుగా సాగుతుంది. ఇందుకు సంబంధించి పక్కా సమాచారం అందటంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఏజెన్సీ ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్ పెట్టి.. నిందితులను కటకటాల్లోకి పంపుతున్నారు. రవాణ సౌకర్యం లేని ప్రాంతాల్లో, అటవీ పరిసర ప్రాంతాల్లో అంతర పంటగా గంజాయి సాగు చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలో జిల్లా పోలీసులు అప్రమత్తయ్యారు. పక్కా సమాచారంతో గంజాయి క్షేత్రాలపై దాడులు చేపట్టారు. ఇంటెలిజెన్సీ నిఘా నివేదిక ప్రకారం? ఈ దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. కొందరు ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండటంతో నేరుగా పోలీసులే రంగంలోకి దిగారు. విస్తృతంగా దాడులు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే? చాలా ప్రాంతాల్లో తనిఖీలు చేపడుతున్నారు. కడెం, పెంబి దస్తురాబాద్ పరిధిలోని మారుమూల గిరిజన గూడాల్లో గంజాయి సాగు ఎక్కువగా ఉన్నట్లు పోలీసులు దాడుల్లో తేలింది. దట్టమైన అడవిగా పేరు గాంచిన అల్లంపల్లి పరిసర ప్రాంతాల్లో కొందరు పోడు వ్యవసాయం చేస్తున్నారు. మావోయిస్టు ప్రాబల్యం ఉన్న ఏరియాగా కూడా గుర్తింపు పొందింది. అయితే ఇక్కడ నివాసం ఉంటున్న కొందరు? గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సాగు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కంది పంటను పోలి ఉండే గంజాయి మొలకల ద్వారా దందాను కొనసాగిస్తున్నారు. నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి శర్మల ఆధ్వర్యంలో స్వయంగా పోలీసులు సోదాలు నిర్వహించారు. అల్లంపల్లి అటవీ పరిధిలోని మంగల్ సింగ్ తాండ, బాబా నాయక్ తండా మధ్య ఉన్న దట్టమైన అడవుల్లో తనిఖీలు చేపట్టారు. ఇక్కడ అంతు చిక్కని రీతిలో పోలీసులకు 70 లక్షలకు పైగా విలువైన గంజాయి పట్టుబడింది. ప్రధాన సూత్రదారులను ఆరుగురిని అరెస్టుచేశారు. గత ఏడాది కడెం మండలం ఇస్లాంపూర్ ప్రాంతంలో భారీ ఎత్తున పంట సాగు చేస్తున్న గంజాయి మొక్కలను పోలీసులు ధ్వంసం చేశారు. గంజాయి సాగు పెద్ద ఎత్తున ఉన్నప్పటికీ అబ్కారీ శాఖ అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. మొక్కుబడిగా కొన్నిచోట్ల సోదాలు చేస్తూ? నిందితులను అరెస్టు చేసి చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. గంజాయికి బానిస అవుతూ యువత పక్కదారే పట్టే అవకాశాలు ఉన్నాయని? ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. గంజాయి సాగుతో పాటు రవాణా చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల హెచ్చరించారు. ఇటీవలే పలుచోట్ల జరిపిన తనిఖీల్లో భారీగా గంజాయిని పట్టుకున్నామని చెప్పారు. యువతను పెడదోవ పట్టకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# ఉమ్మడి ఖమ్మంలో దారులు మూసుకుపోయినట్టేనా..?

ఖమ్మం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో గులాబీ పార్టీ ఇంత వరకు గెలవలేదు ..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన మూడు అసెంబ్లీ ఎన్నికలలో కారు పార్టీకి అక్కడ విజయం దక్కలేదు .. అయితే 2014 ఎన్నికల్లో వైసీపీ నుండి గెలిచిన తాటి వెంకటేశ్వర్లు. 2018 ఎన్నికల్లో తెలుగుదేశం నుంచి గెలిచిన మెచ్చా నాగేశ్వరరావులు తర్వాత పార్టీ ఫిరాయించి బీఆర్ఎస్ పార్టీలో చేరి ఆ పార్టీ ఎమ్మెల్యేలుగా కొనసాగారు. పార్టీ పిరాయించిన తాటి వెంకటేశ్వర్లుని 2018లో మెచ్చా నాగేశ్వరరావు ఓడిస్తే.. 2023లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన మెచ్చా నాగేశ్వరరావును ఓటర్లు ఓడించి ఇంటికి పంపించారు. అలాంటి అశ్వారావుపేట నియోజకవర్గంలో ఆ ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల మధ్య జరుగుతున్న అంతర్గత పోరు గులాబీ కేడర్‌ని తీవ్ర గందరగోళంలోకి నెడుతోందంట. బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్న తాటి వెంకటేశ్వర్లు ? జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావులను పద్ధతి మార్చుకోవాలని హెచ్చరిస్తున్నారు ?తాను ఎన్నికల్లో ప్రచారం చేయకుండా ఉంటే గత ఎన్నికల్లో మెచ్చా నాగేశ్వరరావుకు డిపాజిట్లు కూడా వచ్చేవి కావని స్టేట్‌మెంట్లు ఇస్తున్నారు. నాగేశ్వరరావు ఇటీవల నియోజకవర్గంలోని మామిడి తోటలో తనకు సమాచారం లేకుండా రేగా కాంతారావుతో సమావేశం ఏర్పాటు చేయడంపై తాటి వెంకటేశ్వర్లు గుర్రుగా ఉన్నారంట. దానిపై తన మనసులో ఉన్న బాధను ఆయన తన అనుచరుల ముందు ఏకరువు పెడుతున్నారంట. నియోజకవర్గంలో ఇలాంటి తోట రాజకీయాలు మానుకొవాలని తాటి వెంకటేశ్వర్లు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఘాటుగానే విమర్శించటంతో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న వర్గ విభేదాలు రోడ్డున పడ్డట్లైంది. స్థానిక సంస్థల ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో పార్టీని ముందుండి నడిపించాల్సిన ఇద్దరు నాయకులు ఇలా ఇంచార్జ్ పదవి కోసం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ పార్టీ పరువును కాస్త బజారు కీడుస్తూన్నారంటూ కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. వాస్తవానికి గత ఎన్నికల్లో ఓడినప్పటి నుంచి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తనకు తానే పార్టీ ఇంచార్జ్ అని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు. ఇదే తాజాగా ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల మధ్య చిచ్చుకు కారణంగా మారిందనే టాక్ వినిపిస్తోంది. ఒకరినొకరు విమర్శించుకుంటూ పార్టీ పరువును బజారుకిడిస్తున్నారనే వాదనలు బలంగానే వినిపిస్తున్నాయి. అశ్వారావుపేట నియోజకవర్గంలో వాస్తవానికి ఈ ఇద్దరి నేతల మధ్య వైరం ఈ నాటిది కాదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికల్లో వైసీపీ నుండి తాటి వెంకటేశ్వర్లు. తెలుగుదేశం పార్టీ నుండి మెచ్చా నాగేశ్వరావు పోటీ చేయగా తాటి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. గెలిచిన ఆరు నెలల్లోనే తాటి వెంకటేశ్వర్లు అధికారం చేపట్టిన గులాబీ పార్టీలో చేరిపోయారు. 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తాటి వెంకటేశ్వర్లు పోటీ చేస్తే.. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మెచ్చా నాగేశ్వరావు పోటీచేసి విజయం సాధించారు. అయితే మెచ్చా నాగేశ్వరరావు కూడా మారిన రాజకీయ పరిణామాలతో బీఆర్ఎస్ పార్టీలో చేరిపోయారు. అప్పటినుండి ఇద్దరూ మాజీ ఎమ్మెల్యేలు ఒకే పార్టీలో కొనసాగుతూ ఉన్నప్పటికీ అంతర్గతంగా వైరం కొనసాగుతూనే ఉంది. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఘోర ఓటమి తర్వాత ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గులాబీ పార్టీ ఇన్చార్జిలుగా ఎవరిని నియమించలేదు. కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అశ్వరావుపేట ఇన్చార్జ్‌గా ఎవరినీ నియమించలేదని పదపదే ప్రకటిస్తున్నారు . అయితే మెచ్చా నాగేశ్వరావు మాత్రం తానే ఇన్చార్జి అంటూ పార్టీ కార్యక్రమాలు చేస్తుండటం వాటికి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మద్దతు ఇస్తుండటం. పార్టీ కార్యక్రమాలపై సమాచారం ఇవ్వకపోవటం పట్ల తాటి వెంకటేశ్వర్లు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు అధ్యక్షతన రాగా కాంతారావు దమ్మపేట మండలంలో పర్యటించారు.. ఈ పర్యటనలో భాగంగా మెచ్చా నాగేశ్వరావుకు చెందిన ఓ కొబ్బరి తోటలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి ఎన్నికల సమయంలో పార్టీలో చేరిన సున్నం నాగమణి, భూక్యా ప్రసాద్, తాటి వెంకటేశ్వర్లు వంటి ముఖ్యనేతలకు సమాచారం అందలేదు..దీనితో ఆగ్రహించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు దమ్మపేట మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో మీడియా సమావేశం ఏర్పాటుచేసి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరావుల పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మెచ్చా నాగేశ్వరావు మామిడి, కొబ్బరి తోట రాజకీయాల మానుకోవాలని , పార్టీలో అందర్నీ కలుపుకుని పోవాలని హితవు పలుకుతూ మాట్లాడారు. ఒక దశలో తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొనకపోయుంటే కనీసం బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కేవి కావన్నారు. అలానే రేగా కాంతారావు రాజకీయాల్లో తనకంటే జూనియర్ అని, తాను బూర్గంపాడు ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో రేగా కాంతారావు పీఈటీ గా పనిచేస్తూ సెల్యూట్ కొట్టేవాడని అన్నారు.. జిల్లా అధ్యక్షుడిగా పనితీరు మార్చుకొకపోతే తనదారి తాను చూసుకుంటాననీ హెచ్చరికలు జారీ చేశారు. తాటి వెంకటేశ్వర్లు విమర్శల పై స్పందించిన రేగా కాంతారావు పార్టీలో ఉ ండటం ఇష్టం లేనివారే ఇలా మాట్లాడతారని యద్దేవా చేశారు. దాంతో ఇన్‌డైరెక్ట్‌గా తాటి వెంకటేశ్వర్లును పార్టీలో నుంచి పొమ్మని చెప్పినట్లైందన్న ప్రచారం జరుగుతుంది. రేగా కాంతారావు ఇలా స్పందించడానికి అసలు కారణం వేరే వుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఇటీవల కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేస్తుండటంతో ఆయనను అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ బిఆర్ఎస్ కోర్టుకెక్కింది. ఆ స్థానానికి తిరిగి ఉపఎన్నిక వస్తుందేమోనని ఆశలు పెట్టుకున్న రేగా కాంతారావు,, భద్రాచలం నుండి పోటీ చేయాలని భావించారంట..అయితే తాటి వెంకటేశ్వర్లు అశ్వారావుపేట కాదంటే భద్రాచలానికి అయినా ఇన్చార్జిగా నియమించాలని పార్టీ అధిష్టానాన్ని కోరుతుండటంతో.. తన ఉనికికే ప్రమాదం వస్తుందని గ్రహించిన రేగా కాంతారావు ఆయన్ని టార్గెట్ చేస్తున్నారంట. జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ తుడిచిపెట్టుకొని పోవటంతో పార్టీని ముందుకు నడిపే నాథుడే కరువయ్యాడు. ఓ పక్క పార్టీ కార్యక్రమాలు నిర్వహించలేని పరిస్థితి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు అభ్యర్థులే కరువయ్యారంటున్నారు. పార్టీలో వున్న అరకొర నేతలు పక్క పార్టీల వైపు చూస్తున్నారు.. ఇలాంటి దయనీయ స్థితిలో ఉన్న పార్టీలో ఆ ముగ్గురి మధ్య నడుస్తున్న మూడుముక్కలాట పార్టీ వర్గాలకు అంతుపట్టకుండా తయారవుతుందంట.

# హైడ్రా... మరింత వేగంగా...

హైదరాబాద్: హైడ్రా.. ఈ పేరు వింటే చాలు హైదరాబాద్ నగరంలోని ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అక్రమ నిర్మాణాల కూల్చివేతల్లో తమవంతు ఎప్పుడొస్తుందోనంటూ బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. అయితే ఇన్నాళ్లు ఫిర్యాదుల స్వీకరణ విషయంలో పరిమితంగా వ్యవహరించిన హైడ్రా త్వరలోనే నేరుగా సామాన్య ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించాలని నిర్ణయించింది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ దిశగా ఈ మేరకు అడుగులు వేస్తోంది. నూతన సంవత్సరం 2025 ప్రారంభం నుంచి ప్రతి సోమవారం అర్జీలు స్వీకరించాలని నిర్ణయించింది. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో జనాల నుంచి ఫిర్యాదులు తీసుకోనుంది. ఇందుకోసం గ్రీవెన్స్ డే ఏర్పాటు చేసి సీనియర్ అధికారులు అందుబాటులో ఉండేలా చూస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. చెరువులు, నాలాలు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు, పార్కుల ఆక్రమణలపై ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తామని ఆయన వెల్లడించారు. సామాన్య జనాలే నేరుగా ఫిర్యాదులు చేసే అవకాశాన్ని హైడ్రా కల్పించడంతో ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా వెలుగులోకి వచ్చే ఆక్రమణలు కూడా పెరిగే ఛాన్స్ ఉంది. ఇంతకాలం జీహెచ్ఎంసీ, ఇతర ప్రభుత్వ విభాగాలు గుర్తించిన ఆక్రమణలు, అలాగే వాట్సప్, ఫోన్‌కాల్స్ ద్వారా హైడ్రా ఫిర్యాదులు స్వీకరించింది. పలుచోట్ల స్థానిక ప్రజలు కలిసికట్టుగా కూడా ఫిర్యాదులు చేశారు. అయితే ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో నేరుగా సామాన్యుల నుంచే ఫిర్యాదులు స్వీకరించాలని హైడా నిర్ణయించింది. కాగా ఇప్పటివరకు వాట్సప్, ఫోన్ కాల్స్ ద్వారా హైడ్రాకు వేలాది ఫిర్యాదులు అందాయి. వాటన్నింటిని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఆక్రమణలు తొలగిస్తోంది. స్థలాలను స్వాధీనం చేసుకొని ప్రభుత్వానికి అప్పగిస్తోంది. ప్రజల ఫిర్యాదులు కూడా ప్రారంభమైతే 2025లో హైడ్రా దూకుడు మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది

# తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రచారం



జయశంకర్ భూపాలపల్లి: ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా ప్రజా కళాయాత్ర తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఓనపాకల కుమార్ నేతృత్వంలో ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారాన్ని మహాదేవపూర్ మండలంలో ని చంద్రుపల్లి అన్నారం గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నటువంటి ఆరు గ్యారెంటీ ల పైన ప్రజలకు అర్థమయ్యే విధంగా వారి ఆటపాట మాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచే విధంగా కార్యక్రమాన్ని చేపట్టారు కళాయాత్ర కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన ఏర్పడిందని ఈ సందర్భంగా డి.ఎస్.బి సాంస్కృతిక విభాగం మంథని డివిజన్ అధ్యక్షులు రాజ్ సడవల్ మాట్లాడుతూ మహాదేవపూర్ మండలంలో 17 వ రోజు చంద్రుపల్లి అన్నారం గ్రామాలలో పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కళాయాత్ర చేపట్టారు అని వారు అన్నారు ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పై కళాజాత జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే అవగాహన కార్యక్రమం చేపట్టారు అని రాజ్ సడవల్ మాట్లాడారు ప్రభుత్వం ఆరు గ్యారంటీలను మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటగ్యాస్ 500 కే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంపు రైతు రుణమాఫీ రెండు లక్షలకు పైన ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నారు అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భూపాలపల్లి జిల్లా టీం లీడర్ ఓనణపాకల కుమార్, సొదారి సురేందర్, ఆత్మకూరి మహేందర్, కమ్మల ప్రవీణ్ కుమార్, చీకట్ల శంకర్, చిలుముల మధుబాబు, జాడి సుమలత, కాస స్వాతి, పులి రాధిక, సెగ్గంశిరీష, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మేడారంలో ఏం జరుగుతోంది...

వరంగల్: వరుసగా పూజారులు చనిపోయారు. నెలల వ్యవధిలోనే ప్రాణాలు విడిచారు. దాన్ని మర్చిపోకముందే హోరుమంటూ సుడిగాలి వచ్చింది. వేలాది వృక్షాలను నేలమట్టం చేసింది. ఇది జరిగిన కొద్ది రోజులకే భూకంపం వచ్చింది. వీటన్నింటికీ మేడారం, దాని చుట్టుపక్కల ప్రాంతాలు కేంద్రం కావడం కలకలం రేపుతోంది. చూస్తుంటే ప్రకృతి ఏదో మనకు చెప్పాలని చూస్తోంది. ఒక ఘటన జరిగితే ఈ యాదృచ్ఛికమంటాం.. మరోసారి జరిగితే దురదృష్టం అంటాం. ఇంకోసారి జరిగితే దారుణం అంటాం. ఇప్పుడు మేడారం విషయంలోనూ అదే జరుగుతోంది.. దట్టమైన అడవికి కేంద్రంగా.. సమ్మక్క సారలమ్మ కు విడిదిగా మేడారం ఉంది. ఈ మేడారం లో రెండు సంవత్సరాలకు ఒకసారి ఫిబ్రవరి నెలలో జాతర జరుగుతుంది.. ఇది ఆసియా ఖండంలోనే అత్యంత పెద్దదైన గిరిజన జాతర. ఈ జాతరకు లక్షలాదిమంది భక్తులు వస్తుంటారు. దీనిని తెలంగాణ కుంభమేళాగా పేర్కొంటారు. అటువంటి ఈ ప్రాంతంలో మేడారం జాతరను గిరిజన పూజారులు దగ్గరుండి నిర్వహిస్తారు. వారి పూజా విధానం కూడా భిన్నంగా ఉంటుంది. అయితే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో పూజలు నిర్వహించే పూజారులు ఇటీవల చనిపోయారు. నెలల వ్యవధిలోనే అనారోగ్యానికి గురై కన్నుమూశారు. పూజారులు ఇలా చనిపోవడం మిగతా వారికి సహజ ప్రక్రియ లాగా కనిపించినప్పటికీ.. ఆ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు మాత్రం ఏదో కీడు లాగా అనిపించింది. ఈ ఘటన జరిగిన కొద్ది రోజులకే ఇటీవల బీభత్సమైన గాలి ఆ ప్రాంతంలో వచ్చింది. మేడారం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న అడవిని నేలమట్టం చేసింది. వేలాది వృక్షాలు నేలకూలాయి. ఈ ఘటన జరిగే ఒకరోజు ముందు అక్కడ ఉండే కోతులు, దుప్పులు, ఇతర అటవీ జంతులు కేకలు వేసుకుంటూ భయపడి దూరంగా వెళ్లిపోయాయి. అవి వెళ్లిపోయిన మరుసటి రోజు అక్కడ చండ ప్రచండమైన వేగంతో గాలులు వీచాయి. వేలాది వృక్షాలు నేలకొరిగాయి. వీటిని ప్రకృతిలో జరిగే మార్పు అని శాస్త్రవేత్తలు కొట్టి పారేసినప్పటికీ.. ఏదో జరుగుతోందనే భయం మాత్రం ఇక్కడి ప్రజల్లో ఉంది. ఇక బుధవారం తెలుగు రాష్ట్రాలలో నమోదైన స్వల్ప భూకంపం మేడారం కేంద్రం గానే మొదలైంది. బుధవారం ఉదయం మేడారం గద్దె స్వల్పంగా ఊగింది. ఉదయమే అమ్మ వార్లకు పూజలు చేయడానికి ఓ మహిళ అక్కడికి వచ్చింది. ఆమె అక్కడికి చేరుకోగానే కొంత సమయం తర్వాత గద్దెలు ఊగినట్టు కనిపించింది. ఆమెలో ఆందోళన మొదలైంది. ఆ తర్వాత ఈ విషయాన్ని బయటికి వచ్చి చుట్టుపక్కల ఉన్న వాళ్లకు చెప్పింది. ఆ తర్వాత వరంగల్, కరీంనగర్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో భూమి స్వల్పంగా కంపించింది. అయితే ఈ సంఘటనలు మొత్తం మేడారం, దాని చుట్టుపక్కల ప్రాంతాల కేంద్రంగా జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. "మొన్న పూజారులు చనిపోయారు. నిన్న భారీగా చెట్లు కూలిపోయాయి. ఇవాళ భూకంపం వచ్చింది. చూస్తుంటే ఏదో జరుగుతోంది.. పెనువిపత్తు సంభవిస్తుందా? ప్రకృతి ఏమైనా చెప్పాలి అనుకుంటున్నదా? వీటన్నింటికీ మేడారం, దాని చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలు కేంద్రాలు కావడం ఆందోళన కలిగిస్తున్నది. ఇటీవల జరిగిన జాతరలో అమ్మవార్లకు ఏమైనా తక్కువ జరిగిందా? జాతర నిర్వహణలో ఏదైనా అపచారం చోటు చేసుకుందా?" అనే అనుమానాలు మేడారం వాసుల్లో వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఇవన్నీ ప్రకృతిలో సంభవించే మార్పులేనని, వీటికి విపరీతార్థాలు తీయొద్దని శాస్త్రవేత్తలు అంటున్నారు. మూఢనమ్మకాలను వ్యాప్తి చేయొద్దని సూచిస్తున్నారు.

**భయం..భయం**


మేడారం కేంద్రంగా భూ ప్రకంపనలు చోటు చేసుకోవడం సంచలనం కలిగిస్తోంది. భూ ప్రకంపనల వల్ల పెద్దగా నష్టం చోటు చేసుకోకపోయినప్పటికీ శాస్త్రవేత్తలు అధ్యయనంలో సరికొత్త విషయాలు వెలుగుచూస్తున్నాయి.. భూమికి ఐదు నుంచి 40 కిలోమీటర్ల లోతులో తక్కువ వ్యవధిలో భూ ప్రకంపనలు రావడంతో భూకంపం తీవ్రత స్వల్పంగా ఉందట. ఒకవేళ ఇది గనుక భూమికి 10 కిలోమీటర్ల లోతులో గనుక వచ్చి ఉంటే ప్రభావం అత్యంత తీవ్రంగా ఉండేదట. 35 కిలోమీటర్ల లోతులో భూ ప్రకంపనలు చోటు చేసుకోవడంతో ఉపరితలం పైన స్వల్పంగానే ప్రకంపనలు వచ్చాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తెలంగాణలో మేడారం కేంద్రంగా బుధవారం ఉదయం భూ ప్రకంపనలు చోటు చేసుకోవడం సంచలనం కలిగించింది. అయితే ఇక్కడ మాత్రమే ఎందుకు భూ ప్రకంపనలు వచ్చాయనే ప్రశ్న అందరిలోనూ తలెత్తుతోంది. భూమి అనేది అనేక పొరలతో నిర్మితమై ఉంటుంది. ఈ పొరలు కదిలినప్పుడు మాత్రమే భూ ప్రకంపనలు చోటుచేసుకుంటాయి. జియాలాజికల్ సైంటిస్టుల అభిప్రాయం ప్రకారం భూమి ఉపరితలం కింద ఒక స్థానం ఉంటుంది. దానిని భూకంప కేంద్రం అంటారు. భూకంపం తీవ్రంగా వస్తే.. దాని ప్రభావం చాలా దూరం వరకు ఉంటుంది. ఉదాహరణకు 0.5 నుంచి 5.9 వరకు రిక్టర్ స్కేల్ పై నమోదైతే దానిని జియోలాజికల్ పరిభాషలో స్వల్ప భూకంపం అంటారు.. అప్పుడు భూమి కంపించిన తీరుకు ఇంట్లో ఉన్న ఫర్నిచర్ కింద పడిపోతుంది. ఒకవేళ అది 7 నుంచి 7.9 గా నమోదైతే భవనాలు నిట్ట నిలువునా కూలిపోతాయి. దారుణమైన పరిస్థితులు సంభవిస్తాయి. తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లాలో మేడారం కేంద్రంగా బుధవారం ఏర్పడిన భూకంపం తీవ్రత 05.0 మాత్రమే. ఇది కూడా కొన్ని సెకన్ల వ్యవధిలోనే భూమి కంపించింది. ఈ స్థాయిలో భూకంపం 1969 లో ప్రసిద్ధ రామక్షేత్రం భద్రాచలంలో చోటుచేసుకుంది. ఇన్ని సంవత్సరాల అనంతరం భూకంపం రావడం ఇదే తొలిసారి.. అయితే మేడారం కేంద్రంగా భూకంపం రావడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. నది ప్రవహించే చోట భూ ప్రకంపనలు వస్తాయి. ఎందుకంటే నది ప్రవాహం దాటికి భూమి లోపల పగులు ఏర్పడుతుంటాయట. అందువల్ల లోపలి పొరల్లో సర్దుబాటు జరుగుతుందట.. మేడారం ప్రాంతంలో భూకంపం రావడానికి కారణం ఇదేనని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే నదీ పరివాహక ప్రాంతాలు, బొగ్గు గనులు ఉండే ప్రాంతాలలో భూకంపం రావడానికి అవకాశం ఉండదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.. అయితే భూపాలపల్లి జిల్లా పరిధిలో బొగ్గు తవ్వకాలు విపరీతంగా జరుగుతున్నాయి. ములుగు లోను మట్టి తవ్వకాలు విస్తారంగా జరుగుతున్నాయి. అందువల్లే భూమి పొరల్లో సర్దుబాట్లు జరుగుతున్నాయి. బుధవారం అలాంటి సర్దుబాట్ల వల్లనే భూకంప తరంగాలు వేగంగా వ్యాపించాయని శాస్త్రవేత్తలు అంటున్నారు.. ఇక భూ ప్రకంపనలను సిస్మోగ్రాఫ్ అనే యంత్రం ద్వారా నమోదు చేస్తారు. దేశంలో నాలుగు సిస్మోక్ జోన్లు ఉన్నాయి. ఇందులో తెలంగాణ జోన్ –2 లో ఉంది. అయితే ఈ ప్రాంతంలో అత్యల్పంగానే భూకంపాలు వస్తాయట

# ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

**– తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి**

**– జమ్మికుంట కేవీకేలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు ప్రారంభం**

జమ్మికుంట: ప్రకృతి వ్యవసాయం కనుమరుగు కాకుండా రైతులందరూ సమిష్టిగా కృషి చేయాలని, వ్యవసాయ అనుబంధ రంగాలు కూడా దీనిలో భాగం అవ్వాలని తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని వ్యవసాయ అనుబంధ శాఖకు అనువదించేలా ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు, రైతు సహకార సంఘాల వారు రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని కోరారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం ప్రపంచ నేలల దినోత్సవం, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు ప్రారంభోత్సవం, గ్రామ నవ నిర్మాణ సమితి స్వర్ణోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమ సంఘాలు ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ రంగంలో యాంత్రీకరణపై ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. నేల ఎన్నో రకాల సూక్ష్మ జీవులకు ఆవాసాన్ని కల్పిస్తోందన్నారు. భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలలను అందించడం అందరి బాధ్యతని తెలిపారు. ఆ దిశగా రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కోరారు. ఏటీఏఆర్ఐ డైరెక్టర్ షేక్ ఎన్ మీరా మాట్లాడారు. వ్యవసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలో కార్యాచరణపై దృష్టి సారించాలని కోరారు. రైతులకు ప్రకృతి వ్యవసాయం మీద అవగాహన రావడం కోసం దేశ వ్యాప్తంగా 731 కృషి విజ్ఞాన కేంద్రాలు, 30వేల కృషి సఖీలు (మహిళలు) ద్వారా శిక్షణ ఇచ్చే విధంగా 10వేల జీవ వనరుల కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పంట దిగుబడికి అతి ముఖ్యమైన సేంద్రీయ కర్బన శాతం ప్రకృతి వ్యవసాయం ద్వారా పెరుగుతుందని చెప్పారు.



ఇటువంటి గొప్ప ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.

వ్యవసాయం, రైతు సంక్షేమ సభ్యులు యం.భవానిరెడ్డి, కేవీకే ప్రధాన కార్యదర్శి పి.విజరుగోపాల్‌రెడ్డి, సీనియర్ సైంటిస్టు డాక్టర్ ఎన్.వెంకటేశ్వర్‌రావు మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టును మూడు సంవత్సరాల పాటు జమ్మికుంట, సైదాపూర్ మండలాల్లోని 8 గ్రామాల్లో 6340 మంది రైతులతో 10 వేల ఎకరాలలో ప్రారంభించనున్నట్టు తెలిపారు. అలాగే, 1974లో పరిపాటి జనార్ధన్‌రెడ్డి స్థాపించిన గ్రామ నవ నిర్మాణ సమితి సంస్థ 50సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవాలు నిర్వహించారు. జీవ వనరుల కేంద్రానికి భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లాస్థాయి వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు, కేవికే శాస్త్రవేత్తలు, సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పి.కుమారస్వామి, డాక్యుమెంటేషన్ ఆఫీసర్ రమాకాంత్, ఫీల్డ్ స్టాఫ్, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# పోషకాహారం పెట్టండి

**– మిడ్‌డే మీల్స్ కేసులో హైకోర్టు**



హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో పోషకాలతో కూడిన ఆహారం పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మాగనూరు, బూరుగుపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వికటించిన ఘటనలపై ఆరు వారాల్లో పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని కోరింది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలుపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావులతో కూడిన ధర్మాసనం గురువారం విచారించింది. ప్రభుత్వం తరఫున అదనపు ఏజీ(ఏఏజీ) ఇమ్రాన్ ఖాన్ వాదిస్తూ ఇలాంటి ఘటనలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. నారాయణపేట్, కరీంనగర్ జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో రెండు కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. 25,941 ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మందికి పైగా విద్యార్థులన్నారనీ, వారిలో 75 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం తిని అస్వస్థతకు గురయ్యారని ఏఏజీ వివరించారు. ఈ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కేంద్ర మార్గనిర్దేశకాల ప్రకారం గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి మధ్యాహ్న భోజనాన్ని పక్కాగా పర్యవేక్షించాల్సి ఉంటుందనీ, కానీ క్షేత్రస్థాయిలో ఇలా జరగడం లేదని పిటిషనర్ తరఫు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదించారు. విచారణ 6 వారాలకు వాయిదా పడింది.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ఓటమికి గెలుపు తొలి మెట్టు కావాలి

తాండూర్: నేటి తరం యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి అన్నారు. గురువారం రోజున మాదారం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోని క్రీడా మైదానంలో టిపిఎల్ ప్రీమియర్ లీగ్ యాక్ష న్ పోటీలను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడారు. అంతరించిపోతున్న ఆటలను మర్చిపోకుండ ఉండేందుకు ఇలాంటి పోటీలను నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. చదువుతోపాటు ఆటల్లో కూడా తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని శ్రద్ధగా చదువుకొని ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కొనియాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని ఓడినవారు నిరుత్సాహపరకుండా విజయం వైపు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు మైదం అనిల్ కుమార్, మాసాడి శశివర్ధన్, సాలిగామ శివ, అలీమ్ ఖాన్, మిట్ట వెంకటస్వామి, సహన కిరణ్,సల్మాన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# టీమిండియా 180 ఆలౌట్ మెరిసిన నితీశ్ రెడ్డి!



హైదరాబాద్ : అడిలైడ్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా తొలి ఇన్నింగ్స్ 44.1 ఓవర్లలో 180 పరుగుల వద్ద ముగిసింది. ఆస్ట్రేలియా ప్రధాన పేసర్ మిచెల్ స్టార్క్ 6 వికెట్లతో భారత్ ను కుప్పకూల్చాడు.

ఈ డే/నైట్ పింక్ బాల్ టెస్టు మ్యాచ్ లో టీమిండియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ ఇన్నింగ్స్ తొలి బంతికే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (0) ఖాతా తెరవకుండానే మిచెల్ స్టార్క్ బంతికి ఎల్బీడబ్ల్యూ అయ్యాడు. ఈ దశలో మరో ఓపెనర్ కేఎల్ రాహుల్, శుభ్ మాన్ గిల్ జోడీ రెండో వికెట్ కు 69 పరుగులు జోడించింది. అయితే, 12 పరుగుల తేడాతో భారత్ కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లీ, శుభ్ మాన్ గిల్ ల వికెట్లు చేజార్చుకుని కష్టాల్లో పడింది. రాహుల్ 37, గిల్ 31 పరుగులు చేయగా%ొా% కోహ్లీ 7 పరుగులకే వెనుదిరిగాడు.

రిషబ్ పంత్ 21 పరుగులు చేయగా%ొా% మిడిలార్డర్ లో వచ్చిన కెప్టెన్ రోహిత్ శర్మ క్రీజులో నిలదొక్కుకునేందుకు చాలా కష్టపడ్డాడు. 23 బంతుల్లో కేవలం 3 పరుగులు చేసిన రోహిత్ శర్మ చివరికి స్కాట్ బోలాండ్ బౌలింగ్ లో వికెట్ల ముందు దొరికిపోయాడు.

ఇక, తొలి టెస్టులో తన డైనమిక్ బ్యాటింగ్ తో ఆకట్టుకున్న తెలుగుతేజం నితీశ్ రెడ్డి మరోసారి మెరిశాడు. లోయరార్డర్ లో ఏడో స్థానంలో బ్యాటింగ్ కు దిగి బౌండరీల మోత మోగించాడు. నితీశ్ రెడ్డి 54 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 42 పరుగులు చేయడం విశేషం. నితీశ్ కు తోడు మరో ఎండ్ లో రవిచంద్రన్ అశ్విన్ 22 పరుగులు చేయడంతో టీమిండియాకు ఆ మాత్రం స్కోరైనా వచ్చింది.

చివర్లో హర్షిత్ రాణా (0), జస్ప్రీత్ బుమ్రా (0) డకౌట్ అయ్యారు. నితీశ్ రెడ్డి ఆఖరి వికెట్ గా వెనుదిరగడంతో టీమిండియా ఇన్నింగ్స్ ముగిసింది. టీమిండియా ఇన్నింగ్స్ లో నితీశ్ రెడ్డి టాప్ స్కోరర్ గా నిలిచాడు. స్టార్క్ బౌలింగ్ లో లెంగ్త్ బాల్ ను నితీశ్ లాంగాఫ్ లో సిక్సర్ గా మలిచిన తీరు హైలైట్ గా నిలిచింది.

ఆసీస్ బౌలర్లలో స్టార్క్ 6, కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 2, స్కాట్ బోలాండ్ 2 వికెట్లు తీశారు.

# అండర్-19 ఆసియా కప్... సెమీ ఫైనల్‌లో టీమిండియా టార్గెట్ 174 రన్స్

**- షార్జా వేదికగా భారత్, శ్రీలంక మధ్య రెండో సెమీస్**

**- మొదట బ్యాటింగ్ చేసి 46.2 ఓవర్లలో 173 పరుగులకే ఆలౌటైన లంకేయులు**

**- 3 వికెట్లతో రాణించిన చేతన్ శర్మ**

**- లక్ష్యఛేదనలో భారత ఓపెనర్ల దూకుడు**




అండర్-19 ఆసియా కప్ రెండో సెమీ ఫైనల్‌లో షార్జా వేదికగా భారత్, శ్రీలంక తలపడుతున్నాయి. మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక 46.2 ఓవర్లలో 173 పరుగులకే ఆలౌట్ అయింది. భారత్‌కు 174 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని నిర్దేశించింది. లంక బ్యాటర్లలో లక్విన్ హాఫ్ సెంచరీ (69)తో రాణించగా... షారుజన్ 42 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. ప్రారంభంలో 8 రన్స్‌కే మూడు వికెట్లు కోల్పోయిన శ్రీలంక జట్టును ఈ ద్వయం 93 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకుంది. కానీ, షారుజన్ ఔటైన తర్వాత మళ్లీ లంక వరుస విరామాల్లో వికెట్లు పారేసుకుని చివరికి 173 పరుగుల స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. భారత బౌలర్లలో చేతన్ శర్మ 3 వికెట్లు తీయగా... కిరణ్ 2, ఆయూశ్ 2, గుహా, హార్దిక్ రాజ్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం 174 పరుగుల లక్ష్యఛేదనతో బరిలోకి దిగిన యువ భారత్ దూకుడుగా ఆడుతోంది. ఓపెనర్లు ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నారు. దీంతో భారత్ 8 ఓవర్లలోనే 87 పరుగులు చేసింది. సూర్యవంశీ 23 బంతుల్లోనే 44 పరుగులు చేస్తే, ఆయూశ్ 25 బంతుల్లో 30 రన్స్ చేశాడు.

# యశస్వి జైస్వాల్ పేరిట అవాంఛిత రికార్డు..

## ఇలా ఔటౌ్ కావడం తొలిసారి

**అడిలైడ్ టెస్ట్ మ్యాచ్‌లో ఆరంభ బంతికే యువ బ్యాటర్ ఔట్**

**టెస్ట్ కెరీర్‌లో గోల్డెన్ డకౌట్ కావడం ఇదే తొలిసారి**

**సునీల్ గవాస్కర్, కేఎల్ రాహుల్ సరసన చేరిన యశస్వి జైస్వాల్**




బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య అడిలైడ్ వేదికగా శుక్రవారం రెండవ టెస్ట్ మ్యాచ్ ఆరంభమైంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే మ్యాచ్ ఆరంభంలో భారత్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. మ్యాచ్ తొలి బంతికే యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఔట్ అయ్యాడు. మిచెల్ స్టార్క్ సంధించిన బంతికి ఎల్‌బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. స్టార్క్ ఫుల్ డెలివరీ వేయగా మిడ్ వికెట్ వైపు ఫ్లిక్ చేసేందుకు ప్రయత్నించిన జైస్వాల్ బ్యాలెన్స్ కోల్పోయి బంతిని మిస్సయ్యాడు. దీంతో బాల్ దూసుకెళ్లి ప్యాడ్స్‌ను తాకింది. ఆస్ట్రేలియా ఆటగాళ్లు అప్పీలు చేయడంతో ఆన్-ఫీల్డ్ అంపైర్ క్రిస్ గఫానీ ఏమాత్రం సందేహించకుండా చూపుడు వేలు గాల్లోకి లేపాడు. దీంతో జైస్వాల్ నిరుత్సాహంతో పెవిలియన్ బాట పట్టాడు.ఎదుర్కొన్న తొలి బంతికే ఔట్ కావడంతో యశస్వి జైస్వాల్ పేరిట అవాంఛిత రికార్డు నమోదయింది. జైస్వాల్ తన టెస్టు కెరీర్‌లో గోల్డెన్ డకౌట్ కావడం ఇదే తొలిసారి. దీంతో టెస్టు క్రికెట్‌లో గోల్డెన్ డకౌట్ అయిన మరో ఆరుగురు భారత క్రికెటర్ల జాబితాలో ఈ యువ ఆటగాడు చేరాడు. జైస్వాల్ కంటే ముందు సునీల్ గవాస్కర్, సుధీర్ నాయక్, డబ్ల్యూవీ రామన్, శివ సుందర్ దాస్, వసీం జాఫర్, కేఎల్ రాహుల్ ఉన్నారు.

# గోల్డెన్ డకౌట్. డైమండ్ డకౌట్ అంటే ఏమిటి?




హైదరాబాద్: క్రికెట్ పరి భాషలో ఎదుర్కొన తొలి బంతికే పరుగులేమీ చేయకుండా ఔట్ అయితే గోల్డెన్ డకౌట్ అంటారు. పరుగులేమీ చేయకుండా రెండో బంతికి ఔట్ అయితే సిల్వర్ డక్, మూడో బంతికి ఔట్ అయితే బ్రాంజ్ డకౌట్ అంటారు. ఒక్క బంతిని కూడా ఎదుర్కోకుండా రనౌట్ రూపంలో ఔట్ అయితే డైమండ్ డకౌంట్ అంటారు. ఇండియా -ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న రెండో టెస్టులో యశస్వి జైస్వాల్ ఎదుర్కొన్న తొలి బంతికే ఔట్ కావడంతో గోల్డెన్ డకౌట్ తెరపైకి వచ్చింది.

శ్రీలంక స్పిన్ బౌలర్ మురళీధరన్ 14 సార్లు గోల్డెన్ డకౌట్ రూపంలో రికార్డు సృష్టించారు. లషిత్ మలింగా(13), దినేష్ కార్తీక్(17), రోహిత్ శర్మ(16) సార్లు డకౌట్ రూపంలో మైదానం వీడారు. శ్రీలంక బౌలర్ ముత్తయి మురళీధరన్ 59 సార్లు డకౌట్ రూపంలో ఔటై తొలి స్థానంలో ఉండగా వాల్ష్ కూడా 54 సార్లు డకౌట్ అయి రెండో స్థానంలో ఉన్నారు. భారత్ నుంచి బౌలర్ జహీర్ ఖాన్(44), ఇషాంత్ శర్మ(40), విరాట్ కోహ్లీ(38), హర్భజన్ సింగ్(37), అనిల్ కుంబ్లే(35), రోహిత్ శర్మ(34), సచిన్ టెండూల్కర్(34) సార్లు డకౌట్ రూపంలో వెనుదిరిగారు.

# దిగొచ్చిన పీసీబీ.. ఛాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ మోడల్‌లోనే..కానీ..!

**పీసీబీ సహా వివిధ దేశాల క్రికెట్ బోర్డులతో ఐసీసీ కొత్త అధ్యక్షుడు జైషా అనధికార సమావేశం**

**హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు పీసీబీ అంగీకరించినట్లు ఐసీసీ వర్గాల సమాచారం**

**అయితే, 2027 వరకు భారత్, పాక్‌లో జరిగే అన్ని టోర్నీలు హైబ్రిడ్ విధానంలోనే**




2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ విషయంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) దిగొచ్చినట్లు తెలుస్తోంది. హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు అంగీకరించినట్లు ఐసీసీ వర్గాల సమాచారం. అయితే, 2027 వరకు భారత్, పాక్‌లో జరిగే అన్ని టోర్నీలు హైబ్రిడ్ విధానంలో జరుగుతాయి.

ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా టీమిండియా తన మ్యాచ్‌లను దుబాయిలో ఆడటానికి కూడా మార్గం సుగమమైనట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌తో సహా వివిధ దేశాల క్రికెట్ బోర్డు డైరెక్టర్లతో ఐసీసీ కొత్త అధ్యక్షుడు జైషా గురువారం దుబాయిలోని ఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిపిన అనధికారిక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

"2025 ఛాంపియన్స్ ట్రోఫీని యూఏఈ, పాకిస్థాన్‌లో భారత్‌తో కలిసి ఆడాలని హైబ్రిడ్ మోడల్‌లో అన్నిబోర్డులు సూత్రప్రాయంగా అంగీకరించాయి. ఇది అందరి విజయం. మంచి నిర్ణయం" అని ఐసీసీ వర్గాలు పీటీఐకి తెలిపాయి.

ఇక వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చిలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. దీనికోసం మొదట పీసీబీ తాము హైబ్రిడ్ మోడల్‌ను అంగీకరించబోమని, కావాలంటే బాయ్‌కాట్ చేసేందుకు కూడా రెడీ అని బెదిరించింది. అయితే, గతవారం జరిగిన సమావేశంలో మెట్టుదిగిన పాక్ బోర్డు హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించింది.

కానీ, 2031 వరకు భారత్, పాక్‌లో జరిగే ఐసీసీ టోర్నీలన్నింటినీ ఇదే విధానంలో జరపాలని డిమాండ్ చేసింది. అలా అయితే తాము హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరిస్తామని పేర్కొంది. ఇక తాజా సమావేశంలో ఐసీసీ 2027 వరకు భారత్, పాక్‌లో జరిగే అన్ని టోర్నీలను హైబ్రిడ్ విధానంలో నిర్వహించేందుకు ఒప్పుకుంది. దీనికి పీసీబీ కూడా ఓకే చెప్పినట్లు తెలుస్తోంది.

కాగా, ఈ టైమ్ పీరియడ్‌లో భారత్ వచ్చే ఏడాది అక్టోబర్‌లో మహిళల వన్డే ప్రపంచకప్, 2026లో పురుషుల టీ20 ప్రపంచకప్‌లకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ నేపథ్యంలో ఈ రెండు ఐసీసీ టోర్నీలను హైబ్రిడ్ మోడల్‌లో భాగంగా శ్రీలంకతో కలిసి భారత్ నిర్వహించనుంది.

"2026 పురుషుల టీ20 ప్రపంచ కప్ లో భాగంగా పాకిస్థాన్ తన మ్యాచ్‌లను శ్రీలంకలో ఆడుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ మోడల్ కోసం పీసీబీ డిమాండ్ చేసిన పరిహారం ఇంకా పరిశీలనలో ఉంది" అని ఐసీసీ వర్గాలు తెలిపాయి.

ఇక భద్రతా కారణాల దృష్ట్యా భారత్ 2008 నుంచి పాక్‌లో పర్యటించలేదు. ఈ నేపథ్యంలోనే వచ్చే ఏడాది జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం తమ జట్టును పాకిస్థాన్‌కు పంపించబోమని బీసీసీఐ తేల్చి చెప్పేసింది. అటు పాక్ మాత్రం టీమిండియా తమ దేశానికి రావాల్సిందేనని పట్టుబట్టింది. కానీ, చివరికి మెట్టుదిగొచ్చి ఇప్పుడు హైబ్రిడ్ మోడల్‌ను అంగీకరించాల్సి వచ్చింది. దీంతో ఇన్ని రోజులు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతకు ఫుల్‌స్టాప్ పడినట్లైంది.

# సూర్యవంశి వీరబాదుడు... అండర్-19 ఆసియాకప్ లో ఫైనల్లోకి దూసుకెళ్లిన భారత్

**యూఏఈలో అండర్-19 ఆసియా కప్**

**నేడు సెమీఫైనల్ మ్యాచ్ లు**

**తొలి సెమీస్ లో పాక్ ను ఓడించిన బంగ్లాదేశ్**

**రెండో సెమీస్ లో శ్రీలంకను చిత్తు చేసిన టీమిండియా**

**ఈ నెల 8న ఫైనల్లో టీమిండియా, బంగ్లాదేశ్ ఢీ**




యువ భారత జట్టు అండర్-19 ఆసియా కప్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. షార్జాలో శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్లో భారత్ అండర్-19 టీమ్ 7 వికెట్లతో ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్ లో శ్రీలంక జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది.

అయితే, భారత బౌలర్ల విజృంభణతో లంక 46.2 ఓవర్లలో 173 పరుగులకే చాప చుట్టేసింది.

అనంతరం, 174 పరుగుల టార్గెట్ ను టీమిండియా అండర్-19 కుర్రాళ్లు కేవలం 21.4 ఓవర్లలోనే 3 వికెట్లకు ఛేదించారు. 13 ఏళ్ల సంచలన టీనేజి ఓపెనర్ వైభవ్ సూర్యవంశి శ్రీలంక బౌలర్లను ఊచకోత కోశాడు. సూర్యవంశి 36 బంతుల్లోనే 67 పరుగులు చేయడం ఈ ఇన్నింగ్స్ లో హైలైట్. ఈ బీహార్ కుర్రాడి స్కోరులో 6 ఫోర్లు, 5 సిక్సులు ఉన్నాయి. అంతేకాదు, ఓ ఓవర్లో 31 పరుగులు బాదాడంటే... అతడి దూకుడు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

మరో ఓపెనర్ ఆయుష్ మాత్రే 7 ఫోర్లతో 34 పరుగులు చేయగా.... ఆంద్రీ సిద్ధార్థ్ 22, కెప్టెన్ మహ్మద్ అమాన్ 25 (నాటౌట్) పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్లలో కెప్టెన్ విహాస్ తెమ్మిక 1, విరాన్ చముదిత 1, ప్రవీణ్ మనీశ 1 వికెట్ తీశారు.

ఫైనల్లో భారత్ ఐ బంగ్లాదేశ్

కాగా, మరో సెమీఫైనల్లో బంగ్లాదేశ్ జట్టు పాకిస్థాన్ పై విజయం సాధించింది. దుబాయ్ వేదికగాజరిగిన మ్యాచ్ లో బంగ్లాదేశ్ అండర్-19 టీమ్ 7 వికెట్ల తేడాతో పాక్ ను చిత్తుగా ఓడించింది. ఈ ఆదివారం (డిసెంబరు 8) నాడు దుబాయ్ లో జరిగే ఫైనల్లో భారత్, బంగ్లాదేశ్ తలపడనున్నాయి.

# ముగిసిన తొలిరోజు ఆట..

## ఆస్ట్రేలియాదే ఆధిపత్యం!



బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024-25లో భాగంగా అడిలైడ్‌లో ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య ఆరంభమైన రెండో టెస్టులో మొదటి రోజు ముగిసింది. ఆట ముగిసే సమయానికి ఆసీస్ ఒక వికెట్ నష్టానికి 86 రన్స్ చేసింది. మార్నస్ లబుషేన్ (20బీ 67 బంతుల్లో 3 ఫోర్లు), నాథన్ మెక్‌స్వీనీ (38బీ 97 బంతుల్లో 6 ఫోర్లు) క్రీజులో ఉన్నారు. ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా 13 పరుగులకే అవుట్ అయ్యాడు. మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా ఇంకా 94 పరుగుల వెనుకంజలో ఉంది. అంతకుముందు భారత్ 180 పరుగులకే ఆలౌట్ అయింది. బౌలింగ్, బ్యాటింగ్‌లో అదరగొట్టిన ఆస్ట్రేలియా.. తొలిరోజులో ఆధిపత్యం చెలాయించింది. గులాబీ టెస్టులో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ 44.1 ఓవర్లలో 180 పరుగులకు ఆలౌట్ అయింది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ గోల్డెన్ డకౌట్ అయ్యాడు. మిచెల్ స్టార్క్ వేసిన ఇన్నింగ్స్ మొదటి బంతికే అతడు ఎల్బీగా అవుట్ అయ్యాడు. ఓపెనర్ కేఎల్ రాహుల్ (37), వన్ డౌన్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ (31) జట్టును ఆదుకున్నారు. ఇద్దరు క్రీజులో కుదురుకుని పరుగులు చేశారు. ఈ క్రమంలో రెండో వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యం అందించారు. ఈ సమయంలో స్టార్క్ మరోసారి బౌలింగ్‌కు వచ్చి.. టీమిండియాను దెబ్బ కొట్టాడు. కేఎల్‌ను ఔట్ చేసిన స్టార్క్.. కాసేపటికే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (7)ని పెవిలియన్ చేర్చాడు. మరోవైపు గిల్, రోహిత్ శర్మ (3)లను స్కాట్ బోలాండ్ అవుట్ చేశాడు. రిషబ్ పంత్ (21)ను ప్యాట్ కమిన్స్ పెవిలియన్ చేర్చాడు. ఆర్ అశ్విన్ (22) పర్వాలేదనిపించాడు. ఓవైపు వికెట్స్ పడుతున్నా నితీశ్ కుమార్ రెడ్డి 54 బంతుల్లో 42 పరుగులతో ధాటిగా ఆడి హాఫ్ సెంచరీ ముందు అవుట్ అయ్యాడు. మిచెల్ స్టార్క్ 6 వికెట్లు తీసి భారత జట్టు నడ్డి విరిచాడు. భారత్ ఆలౌట్ అనంతరం మొదటి ఇన్నింగ్స్ ఆరంబించిన ఆస్ట్రేలియాకు ఆరంభం దక్కలేదు. ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా (13)ను జస్ప్రీత్ బుమ్రా ఔట్ చేశాడు. జట్టు స్కోర్ 24 పరుగుల వద్ద స్లిప్‌లో రోహిత్‌కు క్యాచ్ ఇచ్చాడు. యువ ఓపెనర్ మెక్‌స్వీనీకి మార్నస్ లబుషేన్ జతకలిశాడు. ఇద్దరు మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డారు. కెప్టెన్ రోహిత్ బౌలర్లను మార్చినా ఫలితం లేకుండా పోయింది. ఆట ముగిసేసరికి 86/1 స్కోరుతో ఆస్ట్రేలియా మంచి స్థితిలో నిలిచింది.రెండో రోజు ఆరంభంలో టీమిండియా బౌలర్లు వికెట్లు పడగొట్టకుంటే.. ఆసీస్ భారీ ఆధిక్యం సాధిస్తుంది. ఇక భారం అంత బౌలర్లపైనే ఉంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**